بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3
సంచిక 38
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

20 సెప్టెంబర్ 2018, 9 మొహర్రం 1440 హి.ఖ, 20 తబూఖ్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تَیَمَّمُوا الۡخَبِیۡثَ مِنۡہُ تُنۡفِقُوۡنَ وَلَسۡتُمۡ بِاٰخِذِیۡہِ اِلَّاۤ اَنۡ تُغۡمِضُوۡا فِیۡہِ ؕ وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰہَ غَنِیٌّ حَمِیۡدٌ

" నిష్ప్రయోజనమైన వస్తువును, ఏదేని ప్రయోజనమును గూర్చి మీకు అనుమానమున్నప్పుడు దాని వినియోగమును మానుకొనుడు. అల్లాహ్ స్వయం పోషకుడని, మహా సంస్తుతికి సమర్థుడని తెలిసికొనుడు. "

**(బఖ్రహ్ : 268)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ ఈ దుఆలో ఈ భవిష్యవాణి గోప్యముగా గలదు. అదేమనగా, ముసల్మానులలో కొందరు తమ స్వచ్ఛత, స్వాభిమానం వలన గత ప్రవక్తలకు వారసులగుదురు. ఫలితముగా ప్రవక్తృత్వం, సందేశహరుత్వంను పొందెదరు. కొందరు యూదుల లక్షణములను అలవర్చుకొందురు. అలాంటి వారు ఈ ప్రపంచములోనే వినాశంనకు గురి అవుదురు. మరి కొందరు క్రైస్తవులను అనుసరించెదరు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఫాతిహా అధ్యాయములో కేవలం బోధనలే గాకుండా అందులో ఒక భవిశ్యవాణి కూడ గలదు. అదేమనగా, అల్లాహ్ తాలా తన నాలుగు లక్షణాలు సంరక్షణ, కరుణామూర్తి, దయామయుడు, ప్రళయదిన యజమాని అనగా పుణ్య, పాపముల ప్రతిఫలముల నిచ్చువాడు లను ప్రస్తావించి తన సాధారణ శక్తిని ప్రకటిస్తూ ఆ తరువాత సూక్తిలో ఈ దుఆను నేర్పించడం జరిగింది. ఓ అల్లాహ్! గత సన్మార్గుల, ప్రవక్తల సందేశహరులకు మమ్ము వారసులను చేయుము. వారి మార్గమును మాపై తెరుచుము. వారికి ప్రసాదించిన అనుగ్రహములను మాకు ప్రసాదించుము. ఓ దైవమా! ఎవరైతే ఈ ప్రపంచములోనే నీ శిక్షకు గురి అయ్యారో మమ్ము అట్టి జాతుల వారి నుండి కాపాడుము. అనగా యూదులు. వీరు హజ్రత్ ఈసా మసీహ్ కాలంను పొంది, ప్లేగ్ వ్యాధితో నాశనమైనారు. ఓ దైవమా! ఎవరికైతే నీ సన్మార్గం లభించలేదో, ఎవరైతే మార్గ భ్రష్టులైనారో ఆయా జాతుల వారిలో మేము కలసిపోవునట్లుగా చేయకుము. అనగా క్రైస్తవులు. ఈ దుఆలో ఈ భవిష్యవాణి గోప్యముగా గలదు. అదేమనగా, ముసల్మానులలో కొందరు తమ స్వచ్ఛత, స్వాభిమానం వలన గత ప్రవక్తలకు వారసులగుదురు. ఫలితముగా ప్రవక్తృత్వం, సందేశహరుత్వంను పొందెదరు. కొందరు యూదుల లక్షణములను అలవర్చుకొందురు. అలాంటి వారు ఈ ప్రపంచములోనే వినాశంనకు గురి అవుదురు. మరి కొందరు క్రైస్తవులను అనుసరించెదరు. ఎందుకనగా దేవుని వాఖ్యములో దాగియున్న సాంప్రదాయమేమనగా, అతడు ఒకజాతిని ఒక పనిని చేయకూడదని నివారించినను అందులో కొందరు ఆ పనిని చేయుటకు సంసిద్ధముగా ఉందురని దేవునికి తెలియును. మరి కొందరు పుణ్య, పావనమైన కార్యములను తలపెట్టెదరు. ప్రపంచం ఆరంభమైనప్పటి నుండి నేటి వరకు దేవుడు అవతరింపజేసిన ప్రతి దైవగ్రంథములో పేర్కొనబడిన దైవ సాంప్రదాయమేమనగా, అతడే ఏదేని ఒక జాతిని ఏదేని ఒక పని నుండి నివారించినచో లేదా ఏదేని ఒక కార్యమును చేపట్టుమని ప్రోత్సహించినచో తెరచాటు విషయమేమనగా, వారిలో కొందరు ఆ పనిని చేయుదురు, మరి కొందరు చేయరు. కావున ఈ ఆధ్యాయము ఈ విధముగా భవిష్యవాణి చేయుచున్నది. ఈ సమాజంలో ఒక వ్యక్తి పరిపూర్ణ స్థాయిలో ప్రవక్తల రూపంలో బహిర్గతమగును. ఫలితముగా ఆ భవిష్యవాణి ఏదైతే ఈ సూక్తి صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ద్వారా సేకరించబడుచున్నదో అది పూర్తి స్థాయిలో, నిశ్చయముగా పూర్తి గావించబడును. మరల వారిలో హజ్రత్ ఈసా శపించగా, దైవ వినాశనంనకు గురి అయ్యిన వారివలే ఒక వర్గము ఆ యూదుల లక్షణాలతో వెలువడును. ఫలితముగా ఆ భవిష్యవాణి ఏదైతే ఈ సూక్తి غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ ద్వారా సేకరించబడుచున్నదో అది పూర్తి కావలసి యుండెను. మరల వారిలో ఒక వర్గము క్రైస్తవులను పోలి ఉండును. క్రైస్తవులుగా మారిపోవుదురు. వాస్తవానికి వారు మధ్యం సేవించడం వలన, దుష్కార్యములు చేయడం వలన, నీచ, నికృష్ట పనులలో మునిగిపోవడం వలన వారు దేవుని సన్మార్గంను పొందలేకపోయారు. ఫలితముగా ఆ భవిష్యవాణి ఏదైతే ఈ సూక్తి وَلَا الضَّآلِّیۡنَ ద్వారా విశ్వసించినట్లు బహిర్గతమగును. పైగా కలియుగ కాలంలో ముసల్మానులు అనబడే వేలాది మంది యూదుల లక్షణాలను అలవర్చుకొందురనే అభిప్రాయమును ముసల్మానులు తమ సిద్ధాంతములో కల్పుకున్నారు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఎన్నో చోట్ల ఈ భవిష్యవాణి గలదు. వందల మంది ముసల్మానులు క్రైస్తవులుగా మారడం, లేదా క్రైస్తవుల వలే విచ్చల విడి, స్వతంత్రపు జీవితమునకు అలవాటు పడుటను స్వయముగా చూడవచ్చును, ఆస్వాదించవచ్చును. అంతేగాకా ముసల్మానులు అనబడే వారు అనేకులు క్రైస్తవుల జీవిత విధానాన్ని ఇష్టపడుదురు. ముసల్మానులుగా ఉంటూ నమాజ్, రోజా హలాల్, హరామ్ వంటి వాటిని అయిష్టపడుదురు. ఈ రెండు వర్గములు అనగా యూదుల వర్గము, క్రైస్తవుల వర్గము ఈ దేశంలో విస్తరించడంను కూడ నేడు మనము చూస్తున్నాము. కావున ఫాతిహా అధ్యాయములోని ఈ రెండు భవిష్యవాణులు పూర్తిగావడంను నేడు మీరు చూస్తూనే ఉన్నారు. ముసల్మానులు యూదుల లక్షణాలను, క్రైస్తవుల లక్షణాలను ఏ విధముగా అలవర్చుకున్నారో మీ కన్నులతో మీరే స్వయముగా చూస్తున్నారు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 45-47)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలానా ఖాదియాన్ 2014)

# కర్మల సవరణ, మన బాధ్యతలు, హుజూరె అన్వర్ ఉపదేశముల ఆధారముగా

కర్మల సవరణ గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపదేశములను ప్రవేశపెట్టే కంటే ముందు వర్తమాన ఖలీఫా ఉద్యమము గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) ఒక ముఖ్యమైన ఉపదేశమును ప్రవేశపెట్టుట మంచిదని భావించుచున్నాను. హుజూర్ ఇట్లనిరి.

"వర్తమాన ఖలీఫా నోట ఒక విషయము వెలువడిన వెంటనే ఇతర పథకములు, ప్రతిపాదనలు, ప్రణాళికలను పక్కకు నెట్టి ఇప్పుడు వర్తమాన ఖలీఫా నోట వెలువడిన పథకము, ప్రతిపాదన, ప్రణాళికయే లాభదాయకమని భావించవలెను. ఈ ఉత్సాహము జమాఅత్‌లో కలుగునంత వరకు అన్ని ఖుత్బాలు వృధా, పథకములు, ప్రతిపాదనలు విఫలమగును".

**(అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ 31 జనవరి 1936)**

గౌ॥ శ్రోతలారా! కర్మల సవరణ గురించి అవసరమగు విషయములన్నిటిని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రస్తావించిరి. వ్యక్తిగత, సామూహిక సంస్కరణ గురించి శ్రద్ధ మరల్చుచు సంస్కరణకు గల అడ్డంకులన్నిటిని ప్రస్తావించిరి. సంస్కరణకు నియమించబడిన ఉపదేశకులు, శిక్షకులు, హోదాదారులందరికి వారి బాధ్యతలను గుర్తు చేయించిరి. కర్మల సవరణ గురించి మనకు ఆదర్శము, ఉదాహరణగా నున్న వారి సంఘటనల ద్వారా ఉత్తేజపరచిరి. అనగా కర్మల సవరణ గురించి ప్రాథమికంగా విభాగాల రూపంలో కూడ నిశితంగా సూచనలిచ్చిరి.

మన విజయము, సఫలము సత్కర్మలలో దాగి వున్నందున కర్మల సవరణ గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూచించిరి. పవిత్ర, పరిశుద్ధ వ్యక్తులే ప్రపంచములో విప్లవము సృష్టించగలరు. ఈ లక్ష్యమ, గమ్యమును చేరుటకు నేటి కాలములో అనేక అవరోధాలు, కారణాలు ఏర్పడినవి. వాటిని గుర్తించి, సూచించి వాటి నుండి దూరముండవలెనని హుజూర్ మనకు సూచించిరి. హుజూర్ ఇట్లనిరి. "సమాజములోని దుష్టత్వములు, వాటి వ్యాప్తి నేడు ఆచరణ ప్రమాదముగా మారినది. మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు పలు దుష్టత్వములకు అభిప్రాయ స్వాతంత్ర్యము పేరిట చట్టరీత్యా రక్షణ కల్పించడం జరుగుతుంది. అనగా వీధి దుష్టత్వము వీధిలో, నగర దుష్టత్వము నగరములో, దేశ దుష్టత్వము దేశములో యుండెను. కాని నేడు ప్రయాణ సౌకర్యములు, టి.వి. ఇంటర్నెట్ ఇంకా వివిధ మీడియా ప్రతి వ్యక్తిగత, ప్రాంతీయ దుష్టత్వమును అంతర్జాతీయ దుష్టత్వముగా మార్చెను. ఇంటర్నెట్ ద్వారా వేలాది మైళ్ల దూరములను దాటి సంబంధములు ఏర్పరచుకొని నిర్లజ్జ, నిసిగ్గు విషయములను వ్యాపింపజేయుచున్నారు. అమ్మాయిలకు మాయమాటలు చెప్పి వారి కర్మల స్థితులు అటుంచగా వారిని ధర్మము నుండి దూరము చేయుచున్నారు". **(ఖుత్బా జుమా 6 డిశంబర్ 2014)** ఈ పరిస్థితిలో జమాఅత్ సభ్యుల బాధ్యతల గురించి సూచనలిచ్చుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ప్రతి అహ్మదీకిది ఆలోచించు, గ్రహించు స్థానము, భవిష్యత్తు తరాలు ఈ పీడనము, దాడుల నుండి సురక్షితముగా నుండుటకు మన పెద్దలు కూడ ఆదర్శంతులుగా నుండవలెను. నవయువకులు కూడ ప్రార్థనలు చేయుచు, ప్రయత్నించుచు తమ శత్రువుల దాడుల నుండి రక్షించుకోవలెను. శత్రువు తెలియకుండా దాడి చేయుచున్నాడు. ఆహ్లాదము, సమయము గడుపు పేరున మన గృహములలో ప్రవేశించి మన జమాఅత్ యువకులను, బలహీన స్వభావము గల ప్రజలను ప్రభావితం చేయుచున్నాడు". **(ఖుత్బా జుమా 6 డిశంబర్ 2014)**

గౌ॥ శ్రోతలారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు నుడివెను. عليكم انفسكم అనగా మీరు మీ ఆత్మలను సవరించుకొనుము. దుష్టత్వములను ఆదేశించు ఆత్మను సంహరించుట, దానిని అదుపు చేయుట ఒక గొప్ప యుద్ధము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ పదే పదే اقتلوا انفسكم అనగా తమ కోరికలను హతమార్చుమని ఆదేశించెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తమ కవిత్వములో ఈ విషయమును ఇట్లు సూచించిరి.

نفسِ امارہ کی باگیں تھام کے رکھیو گرادے گا ورنہ یہ سیخ و پا ہوکر

అనగా దుష్టత్వమును ఆదేశించు ఆత్మను అదుపు చేసుకొనుము. లేనిచో ఇది నేలమట్టము చేయును. అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు నుడివెను.

وَأَمَّا مَنْ خَافَ مَقَامَ رَبِّهِ وَنَهَى النَّفْسَ عَنِ الْهَوَى. فَإِنَّ الْجَنَّةَ هِيَ الْمَأْوَى.

(అన్నాజిఆత్: 41-42)

అనగా తమ అంతస్థు నుండి భయపడిన వాడు తన ఆత్మను కోరికలతో ఆపినచో, నిశ్చయముగా స్వర్గమే అతని నివాసమగును. వ్యక్తిగత సవరణ ప్రభావము సామూహిక, జాతీయముపై పడునని పవిత్ర ఖుర్‌ఆన్ తెలుపును. إِنَّ اللّٰهَ لَا يُغَيِّرُ مَا بِقَوْمٍ حَتَّى يُغَيِّرُوا مَا بِأَنْفُسِهِمْ అనగా ఒక జాతి సభ్యులు స్వయాన తమ స్థితులను మార్చుకొనుటకు ప్రయత్నించనంత వరకు అల్లాహ్ వారి స్థితులను మార్చడు. అందుకే వ్యక్తిగత సవరణ వైపు హుజూర్ మన దృష్టి సారించి, సామూహిక సవరణ వైపు కూడ మన దృష్టి సారించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఏది ఏమైనప్పటికి వాస్తవాలపై మనము దృష్టి సారించవలెను. 50 శాతం లేదా ఇంత శాతం సవరణ జరిగినదని మనము సంతోషపడకూడదు. మనము ప్రపంచములో విప్లవము సృష్టించాలంటే 100 శాతం టార్గెట్ విధించుకోవలెను. మనము కర్మల సవరణలో 100 శాతం విజయవంతులమైనచో మన జగడములు, మన వివాదములు, మన వాజ్యములు, ఒకరు మరొకరికి కల్గించే ధన నష్ట ప్రయత్నములు, ధన దాహము, టి.వి. ఇతర సాధనాల ద్వారా అసభ్యకర ప్రసారాలను తిలకించుట, ఒకరు మరొకరి గౌరవములో తగ్గుదల, ఒకరు మరొకరిని కించపరచే ప్రయత్నములు, ఈ దుష్టత్వములన్ని అంతమగును. తద్వారా ఇహలోకములోనే స్వర్గ దృశ్యమును చూపించే అనురాగము, ప్రేమ, సోదరభావ వాతావరణము ఏర్పడును. ఆచరణ రూపంలో మన ముందు వచ్చే దుష్టత్వములు ఇవి". **(ఖుత్బా జుమా 6 డిశంబర్ 2013)**

## కర్మల సవరణలో అవరోధములు:

ఏదేని సవరణ సాధ్యమగుటకు అందుకు గల అవరోధాల కారణాలు తెలియవలెను. కారణాలు తెలిసినప్పుడు వాటిని అంతము చేయుట కూడ సులభమగును. కర్మల సవరణ త్వరగా అగును. ఇస్లాం కేవలము పాపము నుండి నివారించడమేకాక పాపమునకు కారణాలు, ప్రేరేపితములను తెలిపి, ఆయా కారణాల నుండి దూరముండుటకు ఆదేశించును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) వ్యాసముల నుండి లబ్ది పొందుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా కర్మల సవరణకు గల 11 అడ్డంకులను సూచించిరి.

1. కర్మల సవరణకు అవరోధముగా ఏర్పడే లేదా ప్రభావితము చేసే విషయములలో మొట్టమొదటి విషయము ఒక దానిని చిన్న పాపముగా మరొక దానిని పెద్ద పాపముగా ప్రజలు భావించుట. అనగా ప్రజలు స్వయాన లేదా తమ పండితుల మాటలలో పడి వారి ప్రభావము వలన కొన్ని పాపములు చిన్నవి, కొన్ని పెద్దవని నిర్ణయించుకొనిరి. ఈ విషయమే కర్మల సవరణకు అవరోధముగా మారుచున్నది. దీనితో మానవునిలో

(10వ పేజీలో చదువుము.)

# జుమా ప్రసంగము

నేడు కూడ నేను కొందరు బద్రి అనుచరులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో ముందుగా హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ గలరు. హజ్రత్ ఉమర్ (రజి) గారి తండ్రి అయిన ఖత్తాబ్ గారితో వీరి వంశీయులకు సాన్నిహిత్యం ఉండేది. ఖత్తాబ్ గారు ఆమిర్‌ను దత్త పుత్రునిగా స్వీకరించెను. ఈ కారణము వలనే వారు ముందుగా ఆమిర్ బిన్ ఖత్తాబ్ పేరుతో ప్రాచుర్యం పొందిరి. కాని పవిత్ర ఖుర్‌ఆన్ ప్రతి వ్యక్తికి కేవలం తనకు జన్మనిచ్చిన తండ్రినే తండ్రిగా పేర్కొనాలని ఆదేశించడం వలన ఆమిర్ బిన్ ఖత్తాబ్‌కు బదులు తన కన్న తండ్రి అయినా రబిఅ నామమును అనుసందానము చేసుకొని ఆమిర్ బిన్ రబిఅ అని పిలిపించుకోవడం జరిగింది.

అనుచర ప్రవక్తను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి, మరే ప్రవక్త రాడు అనే పదాలు గల ఈ కథనము వలన అసత్యం కాజాలదు. ఆ కథనము యొక్క అర్థం కేవలం వారు చివరి ధర్మశాస్త్ర ప్రవక్త అనియు మాత్రమే. మరో నూతన ధర్మశాస్త్రము అవతరించదు. ఎవరు వచ్చిన కూడ వారు హుజూర్ (స) శిష్యరికంలోనే వచ్చెదరు. ఈ వాస్తవమే మనకు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌ల ద్వారా తెలుస్తున్నది.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఈ విధముగా ఉల్లేఖించిరి. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్‌ను బిరే మఅవూన రోజున బర్చితో వారిని పొడ్చినప్పుడు వారు తమ రక్తమును చేతిలోకి తీసుకొని తన ముఖము మరియు తలపై చల్లుకొనెను. ఆ తరువాత فُزْتُ بِرَبِّ الْكَعْبَةِ అని నినాదించెను. అనగా కాబ యొక్క సంరక్షకుని ప్రమాణం, మేము మా జీవిత పరమార్థమును పొందినాము.

దుర్వార్త అందిన రోజు నుండి ముప్పది రోజుల వరకు వారు (స) ప్రతి రోజు ఉదయపు నమాజ్‌లో ఖయామ్ స్థితిలో చాలా ఆవేధనతో రిఅల్, జక్వాన్, ఉసయ్య, బనూ లెహ్యాన్ తెగల పేర్లను ఉచ్చరిస్తూ అల్లాహ్ సన్నిధిలో ఇలా దుఆ చేసేవారు. ఓ నా ప్రభువా! నీవు మా స్థితిపై కరుణించుము. ఇస్లాం వ్యతిరేకుల ఆగాడలను అడ్డుకొనుము. వారు నీ ధర్మమును రూపుమాపుటకు కర్కశముగా, పాశవికముగా అమాయకపు ముసల్మానులను హత మార్చుతున్నారు.

బైఅతే ఉక్బా సందర్భమున హజ్రత్ అబూ లహీషం ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! మాకు మరి కొన్ని తెగల మధ్యల కొన్ని ఒప్పందాలు గలవు. మేము ఇస్లాంను స్వీకరించినప్పుడు, మీ బైఅత్ చేసి మీ వారమైనప్పుడు, ఆ ఒప్పందాల విషయంలో మీరు చెప్పినట్లే మేము నడుచుకొందుము. ( ఆ సందర్భమున అబూ లహీషం ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంతో విన్నవించు కొనుచుండిరి.) కావున ఈ సందర్భమున నేను మీతో చేయు విన్నపము ఏమనగా, ఓ రసూలుల్లాహ్! సల్లల్లాము అలైహి వసల్లం నేటి నుండి మా అనుబంధము మీతో కొనసాగుచున్నది. అల్లాహ్ తాలా మీకు సహాయ సహకారములు అందించినప్పుడు మరియు మీ జాతి వారిపై మీకు విజయం చేకూరినప్పుడు మీరు మమ్ములను వదిలిపెట్టి తిరిగి మీ జాతి వారి వద్దకు వెళ్ళకుము. అలా వెళ్ళి మాకు వలస ప్రమాణ భంగంను కలిగించకుము.

వీరు మన కొరకు ఒక ఆదర్శనీయముగా నిలిచారు. మనకు ఎన్నో విషయాలను గూర్చి తెలిపినారు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్).

జుమా మరియు నమాజ్‌ల తరువాత నేను రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. వారిలో ఒకరు సాహెబ్జాదా మిర్జా మజీద్ అహ్మద్‌గారు. వీరు హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారి కుమారులు. ఆగష్టు 14న 94 సంవత్సరాల వయస్సులో మృతి చెందినారు.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 17 ఆగష్టు 2018 ( 17 జహూర్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు కూడ నేను కొందరు బద్రి అనుచరులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో ముందుగా హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ గలరు. హజ్రత్ ఉమర్ (రజి) గారి తండ్రి అయిన ఖత్తాబ్ గారితో వీరి వంశీయులకు సాన్నిహిత్యం ఉండేది. ఖత్తాబ్ గారు ఆమిర్‌ను దత్త పుత్రునిగా స్వీకరించెను. ఈ కారణము వలనే వారు ముందుగా ఆమిర్ బిన్ ఖత్తాబ్ పేరుతో ప్రాచుర్యం పొందిరి. కాని పవిత్ర ఖుర్‌ఆన్ ప్రతి వ్యక్తికి కేవలం తనకు జన్మనిచ్చిన తండ్రినే తండ్రిగా పేర్కొనాలని ఆదేశించడం వలన ఆమిర్ బిన్ ఖత్తాబ్‌కు బదులు తన కన్న తండ్రి అయినా రబిఅ నామమును అనుసందానము చేసుకొని ఆమిర్ బిన్ రబిఅ అని పిలిపించుకోవడం జరిగింది.

ఇక్కడ దత్తత తీసుకునేవారందరికి ఈ విషయం అర్థమై ఉంటుందని భావిస్తున్నాను. అనగా తమ బంధువులలో గాని, తమ సంబంధీకులలో గాని పిల్లలను దత్తత తీసుకొని పెంచి పెద్ద చేస్తారు. కాని ఆ పిల్లలకు వారి కన్న తండ్రి ఎవరో సరిగా తెలియదు. గుర్తింపు కార్డుల్లో, ప్రభుత్వ రికార్డులలో కన్న తండ్రి పేరుకు బదులు దత్తత తీసుకొని పెంచుకున్న తండ్రులు తమ పేరును నమోదు చేయిస్తుంటారు. ఫలితముగా తరువాత కాలంలో అనేక సమస్యలు ఎదురవుతుంటాయి. ఆ తరువాత కొందరు ఈ విధముగా మార్చండి, ఆ విధముగా మార్చండి అని నాకు లేఖలు వ్రాస్తుంటారు. అందువలనే ఎల్లప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాను సారం నడుచుకోవాలి. కాని కొన్ని సంస్థల నుండి దత్తత తీసుకున్నప్పుడు ఆయా సంస్థల వారు వారికి కన్న తల్లిదండ్రుల గూర్చి ఎలాంటి వాస్తవాలను తెలియజేయరు. మొత్తానికి ఈ వివరణ తరువాత నేను అసలు విషయం వైపు వచ్చెదను.

ఇక్కడ వారి సాన్నిహితులని తెలుపబడింది. ఆ సాన్నిహిత సంబంధాల వలన హజ్రత్ ఉమర్ (రజి) మరియు హజ్రత్ ఆమిర్ (రజి) ల మధ్య చివరి వరకు స్నేహం కొనసాగింది. వీరు ప్రారంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించిరి. వీరు ఇస్లాంను స్వీకరించిన సమయం నాటికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లో ఆశ్రయంను ఏర్పాటు చేయలేదు.( సీరత్ స్సహాబ సంపుటి 2, పుట 333, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి) హజ్రత్ ఆమిర్ (రజి) తన భార్య అయినా లైలా బిన్త్ అబి హస్మతో పాటు హబ్షా వైపు (ఎబిసీనియా) వలస వెళ్ళిరి. ఆ తరువాత మక్కాకు తిరిగి వచ్చి, మరల మదీనా వైపునకు వలస వెళ్ళిరి. హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ భార్యకు మహిళలో అందరికన్న ముందుగా మదీనాకు వలస వెళ్ళిన గుర్తింపు గలదు. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు బదర్ మరియు ఇతర యుద్ధాలన్నింటిలో పాల్గొన్నారు. హిజ్రి 32వ సంవత్సరము వీరు మృతి చెందిరి. వీరు అన్జ వర్గమునకు

చెందినవారు.

హజ్రత్ ఆమిర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇలా తెల్పిరి. మీలో ఎవరైనా పార్థివ దేహం (జనాజ)ను చూసి దానితో పాటు వెళ్ళలేకుండినచో అతడు జనాజను చూసి అది అతనిని దాటి ముందుకు వెళ్ళువరకు లేచి నిలబడవలెను.

అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ తన తండ్రి ఆమీర్‌తో ఇలా ఉల్లేఖించెను. వారు ఒక రాత్రి నమాజ్ సల్పుటకు మేల్కొనిరి. అది హజ్రత్ ఉస్మాన్ (రజి) విషయములో ప్రజలు భిన్నభిప్రాయములు కల్గి ఉన్నటువంటి సమయం. అప్పటికే అల్లరులు ప్రారంభమైనాయి. ప్రజలు హజ్రత్ ఉస్మాన్ (రజి)ను శపించసాగిరి. ఆ కాలమును గూర్చి తెల్పుచూ వారిట్లనిరి. నేను నమాజ్ సలిపి మరల పడుకున్నాను. ఆ సమయములో నేనొక స్వప్నమును చూశాను. అందులో ఒకరు అతడు తన సజ్జనులను ఇలాంటి ఉపద్రవముల నుండి కాపాడినట్లు నిన్ను కూడఈ ఉపద్రవం నుండి కాపాడమని దుఆ చేయుటకు లెమ్ము, అల్లాహ్‌తో దుఆ చేయుమని నాతో అనిరి. కావున హజ్రత్ ఆమిర్ బిన్ రాబిఅ నిద్రనుండి మేల్కొని నమాజ్ సల్పిరి, అతడు సూచించిన విధముగా దుఆ చేసిరి. ఆతరువాత కాలంలో వారు అనారోగ్యమునకు గురి అయినారు. ఆ తరువాత వారు తమ గృహము నుండి బయటకు వెళ్ళలేదు, చివరికి వారి పార్థివ దేహం(జనాజ) యే బయటకు వెళ్ళినది. (అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 118-119, ఆమిర్ బిన్ రబిఅ ప్రచురణ దారుల్ కుతుబ్ల్ ఇల్మియతు) వారిని అట్టి ఉపద్రవం నుండి కాపాడుటకు అల్లాహ్ తాలా వారి కొరకు ఈ మార్గమును ఎంచుకొనెను.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ ఇట్లు తెలిపెను. నేను ఖాన కాబా చుట్టు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ప్రదక్షణలు చేయుచున్నాను. ఇంతలో రసూలే సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పుల దారం తెగిపోయినది. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! దానిని నాకు ఇవ్వండి నేను దానిని సరిచేసుకొని తీసుకవస్తానని విన్నవించుకొంటిని. అప్పుడు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దీనికి అంతగా విలువనివ్వడం గాని, నేను గౌరవించబడడంను గాని నేను ఇష్టపడను అని సమాధానమిచ్చిరి.

(షరహ్ జర్కాని, సంపుటి 6, పుట 49, అల్ ఫజల్ అస్సాని,ఫిమా అక్రాముల్లాహ్ బ మినల్ ఇఖ్లాఖ్ అజ్జకియ్య, ప్రచురణ దారుల్ కుతుబ్ల్ ఇల్మియ బెహరూత్ 1996)

ఇంతగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పనిని తామే చేసుకోవాలని ఆచరణాత్మకముగా నిరూపించి చూపిరి.

ఒక వ్యక్తి హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ ఇంటికి అతిథుడుగా వచ్చెను. వారు ఆ వ్యక్తికి పూర్తి అతిథి మర్యాదలు చేసిరి. వారిని గౌరవించిరి. వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సిఫారిసు చేసిరి. ఆ వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి హజ్రత్ ఆమిర్ వద్దకు వచ్చి ఇట్లనెను. అరబ్ మొత్తంలో అతి గొప్పదైన ఒక లోయ ప్రాంతమును నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను బహుమానముగా అడుగగా వారు నాకు దానిని ప్రసాదించిరి. కావున అందులోని కొంత భాగమును నేను నీకు ఇవ్వాలని అనుకుంటున్నాను. అది నీ జీవితంలో నీకే చెందుతుంది. నీ తదనంతరం నీ వారసులకు చెందుతుంది. అందుకు హజ్రత్ ఆమిర్ (రజి) అతనితో ఇట్లనిరి. నాకు నీ భూభాగపు భాగం ఆవసరం ఏ మాత్రం లేదు. ఎందుకనగా నేడు మా ప్రపంచ ఆలోచనలన్నింటిని అంతమొందించు ఒక అధ్యాయము అవతరించినది. ఆ అధ్యాయము ఇది. اِقۡتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمۡ وَهُمۡ فِیۡ غَفۡلَةٍ مُّعۡرِضُوۡنَ (అన్బియా: 2) (హయాతుస్సహాబ రచన ముహమ్మద్ యూసుఫ్ కాంధుల్వి, సంపుటి 2, పుట 523, బాబ్ ఇన్ఫాఖ్ స్సహాబ ఫి సబీలిల్లాహ్, ప్రచురణ మొససతు (రిసాలతు నాషూన్ 1999) అనగా ప్రజలకు తమ లెక్కలు చూపే సమయం ఆసన్నమైనది. అయినా కూడ వారు పరధ్యానములలో ఉండి ఈ వాస్తవమును మరచినారు.

ఆ ప్రజ్వరిల్లే నక్షత్రాలలో దేవుని పట్ల భక్తి భయము ఈ స్థాయిలో ఉండేది. వాస్తవానికి వీరే ధార్మికతకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చువారు.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅతో మరొక కథనము గలదు. జైద్ బిన్ ఉమ్రూ ఇలా తెల్పిరి. నేను నా జాతి వారి సాంప్రదాయమును తిరస్కరించితిని. ఇబ్రాహీం ధర్మమును అనుసరించసాగితిని. హజ్రత్ ఇస్మాయిల్ సంతతిలో నుండి ఒక అవతారుని అవతరణ కొరకు నేను వేచియుంటిని. అతని నామము అహ్మద్. కాని బహుశ నేను వారిని చూడలేననే భావన నాలో కలుగుచుండెను. అయినా కూడ నేను వారిని విశ్వసించెదను. వారు సత్యవంతులని సాక్ష్యమిచ్చెదను. అతడు ప్రవక్తయేనని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఒకవేళ మీలో ఎవరైనా వారి సమయమును పొందినచో వారు నా సలాంను వారికి తెలియజేయండి. వారి సమయమును గూర్చి నేను కొన్ని సంకేతములను తెల్పుచున్నాను. అవి మీపై బహిర్గతము కాకుండ ఉండలేవు. వారు ప్రళయకాలంనకు చాలా ముందుగా గాని, ప్రళయ కాలమునకు సమీపంలో గాని అవతరించరు. వారి తల నీలాలు ఒత్తుగా గాని, పలుచగా గాని ఉండవు. వారి కన్నులలో ఎరుపుదనం ఎల్లప్పుడు కనిపించును. వారి భుజాల మధ్యన ప్రవక్తృత్వ చిహ్నము ఉండును. వారి నామము అహ్మద్. మక్కా పట్టణం వారి జన్మస్థలముగా, హిజ్రత్‌ను స్వీకరించు స్థలముగా ప్రఖ్యాతి గాంచును. తరువాత కాలములో వారి వంశీయులు వారిని అక్కడి నుండి వెళ్ళగొట్టుదురు. వారి వంశీయులు వారి సందేశమును ఇష్టపడరు. ఫలితముగా వారు యస్రబ్ (మదీనా) వైపునకు వలస వెళ్ళెదరు. ఆ తరువాత వారు విజయమును పొందెదరు. వారి విషయంలో పొరపడకుము. నేను ఇబ్రాహీం ధర్మము ఆధారముగా నగరమంతయు అన్వేషించాను. నేను యూదులలో, క్రైస్తవులలో, అగ్నిని పూజించువారిని అందరిని అడిగి తెలుసుకొన్నాను. వారందరు మీ తరువాత కాలంలో ఈ సమాజము ఏర్పడునని సమాధానమిచ్చిరి. నేను మీకు తెల్పిన సంకేతములనే వారు కూడ నాకు సంకేతములుగా తెల్పిరి. వారి తరువాత మరేలాంటి ప్రవక్త అవతరించదని కూడ తెల్పిరి.

హజ్రత్ ఆమిర్ (రజి) ఇట్లు తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత నేను వారికి జైద్‌ను గూర్చి వివరించితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చిరి. నేను అతనిని స్వర్గములో చూశాను.

(సబీలుల్ హుదా వర్రషీద్ సంపుటి 1, పుట 116. బెహరూత్ 1993)

అనుచర ప్రవక్తను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి, మరే ప్రవక్త రాడు అనే పదాలు గల ఈ కథనము వలన అసత్యం కాజాలదు. ఆ కథనము యొక్క అర్థం కేవలం వారు చివరి ధర్మశాస్త్ర ప్రవక్త అనియు మాత్రమే. మరో నూతన ధర్మశాస్త్రము అవతరించదు. ఎవరు వచ్చిన కూడ వారు హుజూర్ (స) శిష్యరికంలోనే వచ్చెదరు. ఈ వాస్తవమే మనకు పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌ల ద్వారా తెలుస్తున్నది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆమిర్ మరియు హజ్రత్ యజీద్ బిన్ మున్జిర్‌ల మధ్య సోదర బంధంను ఏర్పర్చినారు. (అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 296, వ మిన్ హల్ఫాఆయి బనీ అద్ది ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ 1990) హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ (రజి) హజ్రత్ ఉస్మాన్ (రజి) అమరులైన కొన్ని రోజుల తరువాత మరణించిరి. (అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 119, ఆమిర్ బిన్ రబిఅ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్)

రెండవ అనుచరుడు హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ అన్సారులోని బనూ అద్ది బిన్ నజ్జార్ వర్గీయులకు చెందినవారు. వీరి తండ్రి మిల్‌హాన్ యొక్క అసలు పేరు మాలిక్ బిన్ ఖాలిద్. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ గారి తల్లి పేరు ములైకా బిన్త్ మాలిక్. వీరి సోదరి హజ్రత్ ఉమ్మే సలీమ్ హజ్రత్ అబూ తల్హా అన్సారి

గారి భార్య మరియు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ యొక్క తల్లి. వీరి రెండవ సోదరి హజ్రత్ ఉమ్మే హర్రామ్ హజ్రత్ ఉబాద బిన్ సామిత్ గారి భార్య. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్హాన్ హజ్రత్ అనస్ (రజి) యొక్క మేనమామ. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. బిఇరే మఉవూన దుర్ఘటనలో వీరు అమరులైరి. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఈ విధముగా ఉల్లేఖించిరి. కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లనిరి. మాకు ఖుర్ఆన్ మరియు సున్నతులకు చెందిన బోధనలను నేర్పునైపుణ్యం గల వారిని మాతో పంపగలరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వెంట 70 మంది అనుచరులను పంపిరి. వారందరు ఖుర్ఆన్ కంఠస్తులు. మరల అనస్(రజి) ఇట్లనిరి. వారిలో మా మేనమామ హర్రామ్ కూడ గలరు. వీరందరు ఖుర్ఆన్‌ను పఠించేవారు, రాత్రివేళలో పరస్పరం ఖుర్ఆన్ పాఠలు చెప్పుకొని విజ్ఞానంను పెంచుకునేవారు. పగలు నీళ్ళు తీసుకవచ్చి మస్జిద్‌లో నింపేవారు, అడవులకు వెళ్ళి కట్టెలు కొట్టుకొని వచ్చి నగరంలో అమ్ముకొని, పేదలకు, మస్జిద్‌కే పరిమితమైన అనుచరుల కోసం వంట సామాగ్రి కొనుగోలు చేసేవారు. (అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 390, హర్రామ్ బిన్ మిల్హాన్ , ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(అస్సహాబ సంపుటి 8, పుట 375, 376 ఉమ్మే హర్రామ్ బిన్త్ మిల్హాన్ సంపుటి 8, పుట 408, 409, ఉమ్మే సలీం బిన్త్ మిల్హాన్ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 1995) హజ్రత్ హర్రామ్ బిన్ మిల్హాన్ గారి బిరే మఉవూన ఘటనను కొన్ని నెలల క్రితమే ప్రస్తావించాను. బిరే మఉవూన ఘటనను గూర్చి మరి కొన్ని సందర్భాలలో కూడ ప్రస్తావించాను. ఈ ఘటనను గూర్చి బుఖారిలో కొన్ని కథనాలు గలవు. వీటిని నేను గతంలో ఎన్నడు ప్రస్తావించలేదు.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఈ విధముగా ఉల్లేఖించిరి. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్హాన్‌ను బిరే మఉవూన రోజున బర్చితో వారిని పొడ్చినప్పుడు వారు తమ రక్తమును చేతిలోకి తీసుకొని తన ముఖము మరియు తలపై చల్లుకొనెను. ఆ తరువాత فُزْتُ بِرَبِّ الْكَعْبَةِ అని నినాదించెను. అనగా కాబ యొక్క సంరక్షకుని ప్రమాణం, మేము మా జీవిత పరమార్థమును పొందినాము. (సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతుర్రజీఇ వ రఅల్ హదీస్ 4092)

హజ్రత్ అనస్ (రజి) మరల ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాఇల్, జక్వాన్, ఉసయ్య, బనూ లైహాన్ తెగలకు చెందిన కొందరు వ్యక్తులు వచ్చి మేము ఇస్లాంను స్వీకరించామని తెల్పిరి. ఆపై తమ తెగల వారికి భిన్నముగా తమకు సహాయమును అందించమని కోరిరి. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి సహాయం కొరకు 70 మంది అనుచరులను పంపిరి. హజ్రత్ అనస్ మరల ఇలా తెల్పిరి. మేము వారిని ఖారిలుగా పిలుచుకునేవారము. పగలు వారు వంటచెరుకును తీసుకవచ్చేవారు, రాత్రి వేళలో నమాజ్‌లు సలుపేవారు. అలాంటి వారిని ఆయా తెగలవారు తమ వెంట తీసుకవెళ్ళిరి. బిఇరే మఉవూన ప్రాంతమునకు చేరుకోగానే ఆ తెగల వారు తమ కపటంను బహిర్గపర్చి వారందరిని హతమార్చిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నెల రోజుల పాటు కొన్ని కథనాల ప్రకారం నలుబది రోజుల వరకు నమాజ్‌లలో నిలబడి రాఇల్, జక్వాన్ , బనూ లైహాన్ తెగలను శపిస్తూ దుఆలు చేసిరి.

(సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వస్సిర్, బాబ్ అల్ అవున బిల్ మదద్ హదీస్ 3064, బాబ్ మన్ యన్‌కబ్ అవ్ యత్అన ఫి సబిలిల్లాహ్ హదీస్ 2801)

హజ్రత్ అనస్ (రజి) మరల ఇలా ఉల్లేఖించిరి. ఆ ఖారిలు అమరులైనందున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నెల పాటు నమాజ్‌లో నిలబడి ఎంతో బాధతప్తతో దుఆలు చేసిరి. బుఖారికి చెందిన మరో కథనము ప్రకారం ఆ ఖారీల విషయములో బాధ పడినంతగా మరో సందర్భములో అంతగా బాధపడినట్లుగా నేను వారిని ఎన్నడు చూడలేదు. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ మన్ జలస ఇందల్ ముసీబత, హదీస్ 1300) మరొక కథనములో ఇలా గలదు. ఇది కూడ హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖనమే. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం రకూ తరువాత నిలబడి ఒక నెల పాటు బనూ సులైమ్‌కు చెందిన కొన్ని తెగలను శపించసాగిరి. మరల వారిట్లనిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖారిలలో 40 మందిని లేదా 70 మందిని అన్యారాధుల వద్దకు పంపగా ఈ తెగల వారు అడ్డుతగిలి ఆయా ఖారిలను హతమార్చిరి. వాస్తవానికి వారు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇరువురు పరస్పరం ఒప్పందం కూడ చేసుకున్నారు. ఇందులో కూడ ఈ విధముగానే గలదు. అనగా ఖారీల విషయములో బాధ పడినంతగా మరో సందర్భములో అంతగా బాధపడినట్లుగా నేను వారిని ఎన్నడు చూడలేదు. (సహి బుఖారి, కితాబుల్ జిజ్‌యతు, బాబ్ దుఆల్ ఇమామ్ అలా మన్ నకస హదీస్ 3170)

మరొక ఆధారము ఇలా గలదు. ఇబ్నే హష్షామ్ చరిత్ర ప్రకారం. జబ్బార్ బిన్ సల్మా ఉమ్రూ బిన్ తుఫైల్‌తో కలసి ఆ ఘటన సందర్భములో అక్కడే ఉన్నారు. ఆ తరువాత కాలంలో వారు ఇస్లాంను స్వీకరించారు. వారిట్లు తెల్పిరి. నేను ఇస్లాం స్వీకరించుటకు గల కారణమేమనగా, నేను ఒక వ్యక్తి యొక్క రెండు భుజముల మధ్యలో నేను బర్చిని విసిరాను. ఆ బర్చి యొక్క కొసలు అతని చాతి నుండి బయటకు వెళ్ళడంను నేను చూసాను. అప్పుడు ఆ వ్యక్తి فُزْتُ بِرَبِّ الْكَعْبَةِ అని నినాదించుటను నేను విన్నాను. అనగా కాబ యొక్క సంరక్షకుని ప్రమాణం, మేము మా జీవిత పరమార్థమును పొందినాము. దాంతో వీరు ఎలా సఫలీకృతులైనారని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. నేను అతనిని హతమార్చలేదా?. మరల జబ్బార్ ఇలా తెలిపెను. ఆ తరువాత నేను వారి నినాదమును గూర్చి ప్రజలను అడిగి తెలుసుకోగా, వారు వీరమరణంను పొందడంనే సఫలీకృతగా భావించేవారని ప్రజలు సమాధానమిచ్చిరి. మరల జబ్బార్ ఇట్లనెను. అప్పుడు నేను కూడ వాస్తవానికి వారు దేవుని దృష్టిలో సఫలీకృతులైనారని సాక్ష్యమిచ్చాను. (అల్ యస్రతున్నబవియ్య లి ఇబ్నే హష్షామ్, పుట 603, బిఇరే మఉవూన ఫి సఫర్ సనతు రాబిఅ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు లెబనాన్. 2001)

ఇద్దరు ముగ్గురు అనుచరుల విషయంలో కూడ ఇదే ఘటన లభిస్తుంది. సుమారుగా కొన్ని పదాలు ఇంచుమించు కలుస్తాయి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటయే తమ పరమార్థమని విశ్వసించిన వారే వీరు. ప్రాపంచిక సాఫల్యములు వీరి ముఖ్య లక్షణము కాదు. కావున అల్లాహ్ తాలా కూడ వారి ఈ సంకల్పము వలనే వారి పట్ల సంతృప్తి చెందినట్లు వారిని గూర్చి ప్రకటణ కూడ చేసెను.

బిఇరే మఉవూన దుర్ఘటనలో అమరులవుచూ అనుచరులు దుఆ చేసిరి. ఆ దుఆ ఈ విధముగా గలదు.

اَللّٰهُمَّ بَلِّغْ عَنَّا نَبِيَّنَا اَنَّا قَدْ لَقِيْنَاكَ فَرَضِيْنَا عَنْكَ وَرَضِيْتَ عَنَّا

అనగా ఓ అల్లాహ్! మేము నీలో కలిసిపోయాము. మేము నీతో సంతృప్తి చెందాము, నీవు మా పట్ల సంతృప్తి చెందినావను విషయమును నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు మా ఈ పరిస్థితిని గూర్చి తెలియపర్చుము. హజ్రత్ అనస్ (రజి) ఇలా తెల్పిరి. జిబ్రాయిల్ అలైహిస్సలాం నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని, మీ అనుచరులు అల్లాహ్‌తో కలసిపోయారు అతడు వారి పట్ల సంతృప్తిని కలిగి ఉన్నాడనే విషయమును తెలియపర్చెను.

(అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 267, హర్రామ్ బిన్ మల్హాన్ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియ బెహ్రూత్ 1996)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఈ ఘటనను గూర్చి ఈ విధముగా వివరించిరి. బిఇరే మఉవూన మరియు రజిఇ ఘటనల ద్వారా ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుడిపై అరబ్ తెగలు తమ హృదయాలలో ఏర్పర్చుకున్న లెక్కలేనంత ఆక్రోశం, శత్రుత్వం బహిర్గతమవుతుంది. చివరికి వారు ఇస్లాంకు వ్యతిరేకముగా అత్యంత నీచమైన అబద్ధము, మోసంను

కూడ వదిలిపెట్టేవారు కాదు. కాని ముసల్మానులు తెలివిగలవారైనను, వివేకవంతులైనను, చురుకుదనం గలవారైనను కొన్ని సందర్భాలలో తమ విశ్వాసపు సద్భావన వలన వారి ఎత్తుగడలకు బలైపోయేవారు. ఖుర్ఆన్ కంఠస్థులు, నమాజ్ సల్పువారు, తహజ్జుద్ సల్పువారు, మస్జిద్ యొక్క ఒక మూలకు కూర్చొని దైవధ్యానంలో నిమగ్నమయ్యేవారు. ఆపై పేదరికం, ఆకలితో అలమటించేవారు, అలాంటి వారిని ఆ దుర్మార్గులు తమకు ధార్మిక బోధనలు చేయుమని మోసం చేసి వారిని తమ ప్రాంతములోకి తీసుకవచ్చిరి. వారు అతిథుల రూపంలో వారి ప్రాంతాలకు చేరుకోగా, వారిని చాలా కర్కశముగా వధించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వారి విషయంలో ఎంత బాధ కల్గినను అది తక్కువే అని చెప్పుకోవచ్చును. అయినా కూడ వారు (స) ఆ సమయంలో రజిఇ మరియు బిఇరే మఅవూన హంతకులపై ఎలాంటి యుద్ధమును ప్రకటించలేదు. (బాధ ఉన్నప్పటికి వారి ప్రతికారం తీర్చుకొనుటకు యుద్ధం ప్రకటించలేదు.) కాని ఆ దుర్వార్త అందిన రోజు నుండి ముప్పది రోజుల వరకు వారు (స) ప్రతి రోజు ఉదయపు నమాజ్‌లో ఖియామ్ స్థితిలో చాలా ఆవేదనతో రిఅల్, జక్వాన్, ఉసయ్య, బనూ లెహ్యాన్ తెగల పేర్లను ఉచ్చరిస్తూ అల్లాహ్ సన్నిధిలో ఇలా దుఆ చేసేవారు. ఓ నా ప్రభువా! నీవు మా స్థితిపై కరుణించుము. ఇస్లాం వ్యతిరేకుల ఆగాడలను అడ్డుకొనుము. వారు నీ ధర్మమును రూపుమాపుటకు కర్కశముగా, పాశవికముగా అమాయకపు ముసల్మానులను హత మార్చుతున్నారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 520-521)

కావున నేడు కూడ శత్రువుల ఆగడాలను అడ్డుకొనుటకు దుఆ మాధ్యమముతోనే అల్లాహ్ తాలాతో సహాయమును ఆర్జించవలసిన అవసరం ఉన్నది. అల్లాహ్ తాలాయే వారిని శిక్షించును. మన కొరకు సులభతర మార్గాలను తెరుచును.

హజ్రత్ సఅద్ బిన్ ఖౌలా అను మరొక అనుచరుడు గలడు. కొందరి దృష్టిలో వీరు ఇబ్నే అబి రుహం బిన్ అబ్దుల్ ఉజ్జా ఆమిరి యొక్క విమోచనపు బానిస. వీరు కూడ ఇస్లాంను స్వీకరించిరి. పైగా ప్రారంభీకులలో లెక్కింపబడే వారు. వీరు హబ్షా వైపు రెండవసారి వలస వెళ్ళువారిలో గలరు. హజ్రత్ సఅద్ బిన్ ఖౌలా మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళినప్పుడు హజ్రత్ కుల్సూమ్ బిన్ హిదం ఇంట్లో బస చేసిరి. ఇబ్నే ఇస్హాఖ్ మూసా బిన్ ఉక్బా మొ॥ వారు వారిని బద్రి అనుచరులలో లెక్కించిరి. హజ్రత్ సఅద్ బిన్ ఖౌలా బదర్ యుద్ధములో పాల్గొన్న సమయంలో వారి వయస్సు 25 సంవత్సరాలు. వీరు బదర్, ఉహద్, ఖందఖ్, సులహ్ హుదేబియ్యాలో కూడ పాల్గొనిరి. హజ్రత్ సఅద్ (రజి) హజ్రత్ సుబైఅ అస్లమియా గారి భర్త గారు. వీరు హజ్జతుల్ విదా (చివరి హజ్) ప్రయాణంలో మృతి చెందిరి. వారు మృతి చెందిన కొంత కాలానికి వారికి కుమారుడు జన్మించెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి భార్యతో ఈ బాలుని జననం తరువాత నీకు నచ్చిన వ్యక్తితో నీవు వివాహం చేసుకొనుటకు అనుమతి గలదని సూచించిరి. ఖౌలా (రజి) హజ్జతుల్ విదా సమయంలో మృతి చెందిన విషయంలో తిబ్రి కాకుండా మరెవరు కూడ ఎలాంటి అభిప్రాయమును గాని, అనుమానంను గాని వ్యక్త పర్చలేదు. తిబ్రి దృష్టిలో వారు హజ్జతుల్ విదా కంటే పూర్వమే మృతి చెందినారు.

(అసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 209, 210 సఅద్ బిన్ ఖౌలా, ప్రచురణ దారుల్ ఫికర్ బెహరూత్ 2003) (అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 217, సఅద్ బిన్ ఖౌల ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ 1996)

మరొక అనుచరుని నామము అబూ లహీసం. హజ్రత్ అబూ లహీసం బిన్ లత్‌యాన్ అన్సారి అసలు పేరు మాలిక్, కాని వీరు తన మారుపేరు అయినా అబూలహీసంతో గుర్తింపబడుతారు. వీరి తల్లి లైలా బిన్త్ అతీక్ బిల్లి తెగకు చెందినవారు. అనేక మంది చరిత్ర కారుల దృష్టిలో వీరు ఓస్ తెగకు చెందిన బిల్లి వర్గానికి చెందినవారు. వీరు బనూ అబ్దుల్ అష్అల్‌తో సాన్నిహిత్యం గలవారు. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 7, పుట 365, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహరూత్ 1995). (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 215, అబూ లహీషం బిన్ అత్‌యాన్ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహరూత్ 1995) (సీరతుస్సహాబ సంపుటి 3, పుట 215, అబూ లహీషం బిన్ అత్‌యాన్ ప్రచురణ దారుల్ ఇషాఅత్, కరాచి 2004) ముహమ్మద్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ లహీషం బిన్ అత్‌యాన్ రజియల్లాహు అనుహు అజ్ఞాన కాలంలో కూడ విగ్రహారాధన చేసేవారు కాదు. వాటిని దూషించేవారు. హజ్రత్ అసద్ బిన్ జురారహ్ మరియు హజ్రత్ అబూ లహీషం ఏకేశ్వర అరాధకులు. అన్సారులలో నుండి మక్కాలో ఇస్లాంను స్వీకరించిన వారిలో వీరివురు ప్రథములు. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 341, అబూ లహీషం బిన్ అత్‌యాన్ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియతు బెహరూత్ 1990) కొందరి దృష్టిలో బైఅత్-ఏ- ఉక్బా ఊలా కంటే ముందు హజ్రత్ అసద్ బిన్ జరారతో మరో ఆరుగురు కలసి మక్కాలో ఇస్లాంను స్వీకరించి మదీనాకు వచ్చి అబూ లహీసంకు ప్రచారం చేయడం వలన వీరు ముందుగానే స్వచ్ఛమైన ధర్మపు అన్వేషణలో ఉన్నందున వెంటనే మదీనాలో ఇస్లాంను స్వీకరించిరి. బైఅత్ ఉక్బా ఊలా సమయంలో మక్కా వైపు వేళ్ళే 12 మంది బృందంలో వీరు కూడ ఒకరు. మక్కా చేరుకొని వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిరి. (సీరతుస్సహాబ సంపుటి 3, పుట 215, అబూ లహీషం బిన్ అత్‌యాన్ ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) గారు ఈ విధముగా వ్రాసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల నుండి వేరుగా వెళ్ళి ఒక లోయలో వారిని కలుసుకొనిరి. వారు మదీనా పరిస్థితులను గూర్చి పూర్తి సమాచారమును అందించిరి. ఈ సారి వారందరు వరసగా హుజూర్ (స) చేతిలో బైఅత్ చేసిరి. ఈ బైఅత్ మదీనాలో ఇస్లాం స్థాపన కొరకు ఒక పూనాది రాయి వంటిది. అప్పటి వరకు ఖడ్గపు జిహాద్‌కు అనుమతి లేనందున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం వారితో ఈ పదాలలో బైఅత్ తీసుకొనిరి. ఆ తరువాత జిహాద్ విధిగావించబడిన తరువాత ఆ పదాలలో వారు (స) మహిళలో బైఅత్ తీసుకునేవారు. అనగా మేము దేవున్ని అక్కడేఅని విశ్వసిస్తాము. అన్యారాధన చేయము. వ్యభిచారపు అంచుల వరకు కూడ వెళ్ళము. హత్యలను వదిలి వేయుదుము. ఎవరిపై అబంధాలు వేయము. ప్రతి సత్కార్యములో మీకు సహకరించెదము. బైఅత్ చేసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపన్యసించేవారు. ఒకవేళ మీరు ఈ బైఅత్‌పై స్వచ్ఛతతో, పటిష్టముగా ఉన్నచో మీకు స్వర్గము లభిస్తుంది. ఒకవేళ బలహీనత చూపించినచో మీ వ్యవహారం దేవుని చేతిలో ఉండును. అతడు కొరినట్లు మీతో వ్యవహరించును. ఈ బైఅత్ చరిత్రలో బైఅత్ ఉక్బా ఊలా పేరుతో ప్రసిద్ది కెక్కినది. ఎందుకనగా వారు ఎక్కడైతే బైఅత్ తీసుకున్నరో ఆ ప్రదేశము పేరు ఉక్బా. అది మక్కా మరియు మనా అనే ప్రాంతాల మధ్యలో గలదు. ఉక్బా అనే పదానికి అర్థం ఎత్తైన కొండల మార్గం. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ రచన హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 224-225) హజ్రత్ అబూ లహీషం మక్కా చేరుకొని బైఅత్ చేసిన ఆ ఆరుగురిలో ఒకరు. ఆ తరువాత వారు మదీనాకు చేరుకొని ఇస్లాంను వ్యాపింపజేసిరి. వారిని గూర్చి ఒక ఉల్లేఖనం ఇలా గలదు. అన్సారులలో మక్కాకు వెళ్ళి అందరి కన్న ముందుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకున్న వారిలో వీరే ప్రథములు. వీరు బైఅత్ ఉక్బా ఊలాలో పాల్గొన్నారు. చరిత్రకారులందరు ఈ విషయంపై ఏకాభిప్రాయమును కల్గి ఉన్నారు. బైఅతే ఉక్బా సానియా సమయంలో పాల్గొన్న 70 మందిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 12 మందిని బాధ్యులుగా నియమించినప్పుడు అబూ లహీసం కూడ ఆ 12 మందిలో ఒకరుగా నియమించబడిరి. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 341-342, అబూ లహీషం బిన్ అత్‌యాన్ ప్రచురణ దారుల్ కుతుబ్

ఇల్మియతు బెహ్రూత్ 1990) నిఖాబ్ నఖబ్ యొక్క బహువచనం. అనగా విజ్ఞానం, సామర్థ్యం గలవారు. వారిని వారి నాయకులుగా లేదా అధిపతులుగా లేదా పర్యవేక్షకులుగా నియమించడం జరిగింది.

ఒక కథనములో ఈ విధముగా గలదు. బైఅతే ఉక్బా సందర్భమున హజ్రత్ అబూ లహీషం ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! మాకు మరి కొన్ని తెగల మధ్యల కొన్ని ఒప్పందాలు గలవు. మేము ఇస్లాంను స్వీకరించినప్పుడు, మీ బైఅత్ చేసి మీ వారమైనప్పుడు, ఆ ఒప్పందాల విషయంలో మీరు చెప్పినట్లే మేము నడుచుకొందుము. ( ఆ సందర్భమున అబూ లహీషం ఆଂ హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంతో విన్నవించు కొనుచుండిరి.) కావున ఈ సందర్భమున నేను మీతో చేయు విన్నపము ఏమనగా, ఓ రసూలుల్లాహ్! సల్లల్లాము అలైహి వసల్లం నేటి నుండి మా అనుబంధము మీతో కొనసాగుచున్నది. అల్లాహ్ తాలా మీకు సహాయ సహకారములు అందించినప్పుడు మరియు మీ జాతి వారిపై మీకు విజయం చేకూరినప్పుడు మీరు మమ్ములను వదిలిపెట్టి తిరిగి మీ జాతి వారి వద్దకు వెళ్ళకుము. అలా వెళ్ళి మాకు వలన ప్రమాణ భంగంను కలిగించకుము. ఆଂ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విన్నవిపమును విని చిరునవ్వు చిందించి ఇలా సమాధానమిచ్చిరి. ఇక నుండి మీ రక్తమే నా రక్తముగా పరిగనించబడును. ఇక నుండి మీరు నా వారు, నేను మీ వాడిని. మీతో యుద్ధం చేయువారు నాతో యుద్ధం చేసినట్లే అగును, మీతో సంది కుదుర్చుకున్న వారు నాతో సంది కుదుర్చుకున్న వారగుదురు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 427, హదీస్ 15891 ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998) రసూలే కరీం మక్కా నుండి ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ మరియు హజ్రత్ అబూ లహీసం అన్సారీల మధ్య సోదరబాంధవ్యంను ఏర్పరిచిరి. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 7, పుట 365, ఇబ్నే లహీషం, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 1995)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అన్సారి వ్యక్తి వద్దకు వచ్చిరి. హుజూర్ (స) తో పాటు ఒక మిత్రుడు కూడ గలడు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. ఒకవేళ నీ వద్ద నీళ్ళు ఉన్నచో, లేదా ఈ రోజు రాత్రినీటి తొట్టిలో నీరు ఉన్నచో మాకు ఇవ్వుము. లేనిచో మేము ఇక్కడే మంచినీళ్ళు త్రాగెదము. అక్కడ నీళ్ళు ప్రవహిస్తుండెను. ఆ వ్యక్తి తన తోటలో మొక్కలకు నీళ్ళుకట్టు చుండెను. ఆ వ్యక్తి ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! నా వద్ద రాత్రి పట్టి ఉంచిన నీళ్ళు గలవు. మీరు గుడిసే వైపు నడవండి. ఆ వ్యక్తి అనగా అబూ లహీషం హుజూర్ (స) మరియు వారి మిత్రుడిని తన వెంట తీసుకొని వెళ్ళెను. ఒక పాత్రలో నీళ్ళు పోసి ఇచ్చెను. ఆ తరువాత ఇంట్లో ఉన్నటువంటి మేక పాలను పిండి ఇవ్వగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పాలను త్రాగిరి. వారి మిత్రుడు కూడ ఆ పాలను త్రాగిరి. ఇది బుఖారి కథనము. (సహీ బుఖారి, కితాబుల్ అష్రబా, బాబ్ షరబ లిల్లబని బిల్ మాఇ, హదీస్ 5613)

అదే విధముగా మరొక కథనము ఇలా గలదు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ లహీషం బిన్ అత్తయిహాన్ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు వంటలు వండించిరి. నబీయే కరీం మరియు వారి అనుచరులను విందుకు ఆహ్వానించిరి. అందరు భోజనం చేసాక, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇట్లనిరి. మీ సోదరునికి ప్రతిఫలమును ఇవ్వండి. అనుచరులు ప్రశ్నించిరి. ఓ రసూలుల్లాహ్ ! మేము వారికి ఏ విధముగా ప్రతిఫలములు ఇవ్వగలము?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. మీలో ఎవరైన మరొకరి ఇంట్లో భోజనం చేసినచో, మంచి నీళ్ళు త్రాగినచో వారి కొరకు దుఆ చేయగలరు. ఆ దుఆయే వారి భోజనం లేదా మంచినీళ్ళకు ప్రతిఫలమగును.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ అత్అమ, బాబ్ ఫిద్దుఆ లిరబ్బి త్తఅమ ఇజా అకల ఇందహు హదీస్ 3853) ఇవి ఉన్నత లక్షణాలు. ప్రతి ముసల్మానుడికి తప్పని సరిగా ఉండాలి.

హజ్రత్ అబూ హురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరు బయట తిరుగని వేళలో బయట తిరుగేవారు. తరువాత హుజూర్ వద్దకు హజ్రత్ అబూబకర్ (రజి) వచ్చిరి. అందుకు హుజూర్ (స) ఓ అబూబకర్ నీవు ఇక్కడికి ఎందుకు వచ్చావు?. అందుకు వారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుసుకొనుటకు వచ్చితిని. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ముఖమును తిలకించి వారికి సలాంలను అందించుటకు వచ్చానని సమాధానమిచ్చిరి. మరి కొంత సమయంలోనే హజ్రత్ ఉమర్ (రజి) అక్కడి చేరుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కూడ ఇలాగే ప్రశ్నించిరి. అనగా ఓ ఉమర్ నీవు ఇక్కడికి ఎందుకు వచ్చావు. అందుకు ఉమర్ (రజి) ఓ రసూలుల్లాహ్ ! ఆకలి నన్ను ఇక్కడికి తీసుకవచ్చినదని సమాధానమిచ్చిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు కూడ ఆకలి వేస్తుందని సమాధానమిచ్చిరి. మరల ఆ ముగ్గురు హజ్రత్ అబూ లహీషం ఇంటి వైపు వెళ్ళిరి. వారి వద్ద చాలా మేకలు, ఖర్జూర పండ్ల చెట్లు గలవు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇంటి వద్ద పొందలేకపోయిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి భార్యతో మీ భర్త ఎక్కడ ఉన్నాడు? అని అడిగిరి. అందుకు ఆ మహిళ వారు మా కోసం మంచినీళ్ళు తీసుకరావడం కోసం వెళ్ళాడని సమాధానమిచ్చినది. కొంత సమయం తరువాత అబూ లహీషం కూడ మంచినీళ్ళ కుండను తీసుకొని వచ్చెను. వారు ఆ కుండను ఒక వైపు దించి, వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆలింగనం చేసుకొనిరి. ఆపై తన ధనమును, ప్రాణమును అర్పించుటకు సిద్ధముగా ఉన్నానని తెల్పిరి. మా తల్లి దండ్రులు మీపై త్యాగం చేయుదురు గాకా!. వెంటనే హజ్రత్ అబూ లహీషం ఆ ముగ్గురుని తమ తోటలోకి తీసుకవెళ్లిరి. ఒక దుప్పటిని పర్చిరి. త్వర త్వరగా తోటవైపు వెళ్ళిరి. ఖర్జూర ఫలములు గల ఒక గుచ్చను కొసుకొని వచ్చిరి. ఆ గుచ్చలో పండినవి, పండనివి, మరి కొన్ని భాగా పండినవి కూడ గలవు. దానిని చూసి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రశ్నించిరి. ఓ అబూ లహీషం! నీవు దోరగా పండినవి, పూర్తిగా పండిన ఖర్జూరములను మాత్రమే ఎందుకు తీసుకరాలేదు. ఎందుకు గుచ్చను మొత్తానికి మొత్తం తీసుకవచ్చావు?. అందుకు అబూ లహీషం ఓ రసూలుల్లాహ్! మీరు స్వయముగా మీకు నచ్చిన పండ్లను కోసుకొని తినవలెననే ఆలోచనతో తీసుకవచ్చానని సమాధానమిచ్చిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్






అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఖర్జూరములను ఆరగించి, మంచినీళ్ళు త్రాగిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దేవుని ప్రమాణం. ఇవి ఎంతటి భాగ్యమైన అనుగ్రహములనగా వీటిని గూర్చి ప్రళయ దినమున మీరు ప్రశ్నించబడుదురు. అనగా చల్లని నీడ, చల్లని నీరు, తాజాగా ఉన్నటువంటి ఖర్జూర పండ్లు. ఆ తరువాత అబూ లహీషం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం భోజనం ఏర్పాటు చేయడం కోసం నిలబడగా, ఆc హత్రజ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. పాలు ఇచ్చే మేకను కోయకూడదు. అందుకు వారు ఒక మేక పిల్లను కోసిరి. దానిని వండించి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకరాగా, అందరు ఆ భోజనమును భుజించిరి. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా ప్రశ్నించిరి. నీ వద్ద ఎవరైన బానిసలు ఉన్నారా?. అందుకు అబూ లహీషం లేరని సమాధానమిచ్చిరి. అందుకు హుజూర్ (స) మా వద్దకు యుద్ధ ఖైదీలు వచ్చినప్పుడు నీవు నా వద్దకు రమ్ము అని సూచించిరి. కొంతకాలానికి ఇద్దరు యుద్ధఖైదీలు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం వద్దకు వచ్చినప్పుడు అబూ లహీషం హుజూర్ సన్నిధికి వచ్చిరి. అప్పుడు హుజూర్ (స) ఈ ఇరువురిలో నీకు నచ్చిన వ్యక్తిని తీసుకొనుమని సూచించిరి. అందుకు అబూ లహీషం (రజి) ఓ రసూలుల్లాహ్ నా కోసం మీరే ఎన్నుకొనుడు అని సమాధానమిచ్చిరి. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరినైతే సలహా కోరుదురో వారు న్యాసులగుదురు. ఆతరువాత హుజూర్ (స) ఈ యువకుడిని తీసుకొనుమని సూచించిరి. ఎందుకనగా ఇతడు ప్రార్థనలు చేయుచుండగా నేను చూశాను. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన ప్రత్యేక ఆ యువకుడు ప్రార్థనలు చేయును. అల్లాహ్ తాలాను గుర్తు చేసుకొనువాడు. అతని మనస్సులో మంచి గలదు. ఇతనితో ఉత్తమముగా నడుచుకొనుమని మరల వారికి సూచించిరి. హజ్రత్ అబూ లహీషం తన భార్య వద్దకు వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరికను గూర్చి వివరించిరి. అందుకు వారి భార్య, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు బోధించిన సూచనలు అనగా అతనితో ఉత్తమముగా వ్యవహరించుము. దాని హక్కులను మీరు సరిగా చెల్లించలేరని సమాధానమిచ్చిరి. ఒకవైపు మహిళ, మరోవైపు ఎలాంటి సేవకుడు వారి వద్ద లేడు. సేవకుడు దొరికినప్పుడు అతని పట్ల వ్యవహరించవలసిన ప్రామాణికమును చూడండి. విశ్వాసి గొప్పతనం ఇది. వారి భార్య వారితో ఇట్లనిరి. హక్కు ఎప్పుడు నెరవేరుననగా నీవు అతనికి విముక్తి కల్గించినప్పుడు. నీకు లభించిన సేవకుడిని విముక్తుడను చేయుము. ఫలితముగా అబూ లహీషం అతనిని విముక్తుడను చేసెను. (సునన్ తిర్మిజి, కితాబుజిహద్, బాబ్ మా జాఅ మఇషత లస్సహాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 2369) ఇది అనుచరుల గొప్పతనం.

హజ్రత్ అబూ లహీషం బదర్ , ఉహద్, ఖందఖ్ మరియు ఇతర యుద్ధాలలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్లలంతో పాల్గొనిరి. మోత యుద్ధంలో హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ రవఅ అమరులైన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ లహీషంను ఖైబర్ లోని ఖర్జూర ఫలములను అంచనా వేయుటకు పంపేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హజ్రత్ అబూ బకర్ (రజి) వారిని ఖర్జూర ఫలములను అంచనా వేయుటకు పంపవలెనని నిశ్చయించుకోగా వారు వెళ్ళుటకు తిరస్కరించిరి. అందుకు హజ్రత్ అబూ బకర్ (రజి) మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖర్జూర ఫలములను అంచనా వేయుటకు వెళ్ళేవారు కదా? అని ప్రశ్నించగా, హజ్రత్ అబూ లహీషం నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఖర్జూర ఫలములను అంచనా వేసేవాడిని. నేను అంచనా వేసి తిరిగి వచ్చే సమయానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం నా కోసం దుఆ చేసేవారు. ఆ సమయంలో తానే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలను పొందేవాడినని గుర్తుకు వచ్చినది. ఇదొక భావోద్వేగం. ఇది విన్న తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) వారిని పంపలేదు. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 342, అబూ లహీషం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) వారు తమ భావోద్వేగములను ప్రస్తావించిరి. సాధారణముగా వారందరు ఎల్లప్పుడు విధేయతను ప్రదర్శించేవారు. అవిధేయతను చూపేవారు కాదు. ఒకవేళ హజ్రత్ అబూబకర్ (రజి) వెళ్ళవలెనని ఆదేశించినచో వారు తప్పకుండా వెళ్ళేవారు కాదని సమాధానం ఇచ్చేవారు కాదు. హజ్రత్ అబూబకర్ (రజి) వారిని ఆదేశించలేకపోవడంతో వారు కూడ అబూ లహీషం భావోద్వేగాలను అర్థం చేసుకున్నారని తెలిసిపోతుంది. అందువలనే వారు ఆదేశించలేదు. ఆ తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ (రజి) ఖైబర్ ఉన్న యూదులను అక్కడి నుండి వెళ్ళగొట్టినప్పుడు వారి భూముల విలువల అంచనాలను తెలుసుకొనుటకు కొందరిని పంపవలెనని నిశ్చయించుకొనిరి. హజ్రత్ ఉమర్ (రజి) వారిలో హజ్రత్ అబూ లహీషం (రజి), హజ్రత్ ఫర్వా బిన్ ఉమ్రూ (రజి), హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి)ను పంపిరి. వారు ఖైబర్ ప్రాంతపు భూభాగపు విలువలను, ఖర్జూర తోటల విలువలను నిర్ణయించి వచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఖైబర్ వాసులకు వారి విలువలో సగం విలువలను వారికి చెల్లించిరి. ఆ కాలంలోనే అది 50వేల దిర్హామ్‌లకు మించినది. (కితాబుల్ ముఘాజి, లిల్ వఖ్ది, సంపుటి 2, బాబ్ షానే ఫిదఖ్, పుట 165, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004) ఇక్కడ చూడండి వారు ఖైబర్‌కు వెళ్ళినారు. ఆ భావోద్వేగములు ఇప్పుడు లేవు. కాలం గడిచిపోయింది. అందుకోసమే వారికి ఎలాంటి అవరోధము లేకుండెను. ఎలాంటి ఆటంకము లేకుండెను.

అస్సలాము అలైకుం అని తెలుపుటను గూర్చి కూడ ఒక కథనము గలదు. హజ్రత్ అబూ లహీషం (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. అస్సలాము అలైహకుం తెలుపు వారికి పది పుణ్యాలు లభించును. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి అను వారికి ఇరవై పుణ్యాలు లభించును. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు అని తెలుపువారికి ముప్పై పుణ్యాలు లభించును. (అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 7, పుట 366, అబులహీషం బిన్ అత్తైహాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995). హజ్రత్ అబూ లహీషం మరణించిన సమయంను గూర్చి అనేక కథనాలు లభించును. కొందరి దృష్టిలో వారు హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో మరణించినారు. మరి కొందరి దృష్టిలో వారు 20 లేదా 21వ హిజ్రిలో మరణించినారు. మరి కొందరి దృష్టిలో వారు సిఫ్ఫైన్, సిఫైన్ యుద్ధాలలో హజ్రత్ అలీ (రజి) వైపు నుండి యుద్ధం చేస్తు అమరులైనారు. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 342, అబూ లహీషం ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990). (అసదుల్ ఘాబా, సంపుటి 5, పుట 13, అబూ లహీషం మాలిక్ బిన్ అత్తైహాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

వీరు మన కొరకు ఒక ఆదర్శనీయముగా నిలిచారు. మనకు ఎన్నో విషయాలను గూర్చి తెలిపినారు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్).

జుమా మరియు నమాజ్‌ల తరువాత నేను రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. వారిలో ఒకరు సాహెబ్జాదా మిర్జా మజీద్ అహ్మద్‌గారు. వీరు హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారి కుమారులు. ఆగష్టు 14న 94 సంవత్సరాల వయస్సులో మృతి చెందినారు.

ప్రొ|| ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

ఇన్నా లిల్లాహి వ ఇన్న ఇలైహి రాజివూన్. 2000ల సంవత్సరములో వీరికిఅమెరికాలో గుండె ఆపరేషన్ జరిగినది. ఆ తరువాత పక్షవాతంనకు గురైనారు. అప్పటి నుండి బహుశా వారు మంచానికే పరిమితమై ఉన్నారు. జులై 18, 1924వ సం॥న వీరు హ్రజత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (రజి) మరియు సర్వర్ సుల్తాన భేగం తండ్రి హ్రజత్ గులాం హుస్సైన్ పేషవరి గార్లలకు ఖాదియాన్‌లో జన్మించిరి. ప్రాథమిక విద్యను వీరు ఖాదియాన్‌లోనే అభ్యసించిరి. తాలిముల్ ఇస్లాం హైస్కూల్ నుండే వీరు పదవ తరగతి ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత 1949లో లాహొర్ ప్రభుత్వ కళాశాల నుండి ఎం.ఏ చరిత్రలో అధిక శాతం మార్కులతో ఉత్తీర్ణులైనారు. వారు ఉత్తీర్ణులైనందున అనేకులు హ్రజత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) అభినందనలు తెల్పినారు. వారందరికి హ్రజత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ గారు కృతజ్ఞతలు తెలుపడమే కాకుండా ఈ విధముగా లేఖలు వ్రాసిరి. "నిజానికి విశ్వాసుల సమాజం సంతోషంలో, దు:ఖములో పరస్పర సహకరంతో నిలబడుతుంది. పరస్పర సహకారంతో మనశ్శాంతి, ప్రశాంతత, పటిష్టత లభిస్తుంది. ఇదే జమాఅత్ యొక్క ముఖ్యోద్దేశం." మరల ఇలా వ్రాసిరి. "కాని నేను మిత్రులతో చేయు విన్నపమేనగా, ఈ సంతోషంలో పాలుపంచుకోవడమే గాకా చి॥మజీద్ అహ్మద్‌కు ఏ విధముగానైతే విజ్ఞాన ప్రతిభను బాహ్యముగా ప్రదర్శించు అవకాశం లభించినదో ఆదే విధముగా స్వచ్ఛమైన, వాస్తవమైన విజ్ఞానంను కూడ పొందు అవకాశంను అల్లాహ్ కల్పించాలని, ఆ విజ్ఞానంను ఆచరణాత్మకముగా చూపాలని దుఆ చేయగలరు. ఎందుకనగా ఇదే మన జీవిత పరమార్థం, ముఖ్యోద్దేశం." (మజామీనే బషీర్, సంపుటి 2, పుట 605)

మిర్జా మజీద్ అహ్మద్ మే7, 1944న తన జీవితంను ధార్మిక సేవ కొరకు అంకితం చేసినారు. అదే విధముగా తన విద్యభ్యాసంను కూడ కొనసాగించిరి. 1949 డిసెంబర్‌లో జామిఅతుల్ ముభష్షిరీన్‌లో ప్రవేశం పొందిరి. 1954 వ సం॥ల6 జామిఆ ఉత్తీర్ణులైనారు. వారి నిఖా 1950, డిసెంబర్ 28న జల్సా సాలాన మూడవ రోజు హ్రజత్ నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ మరియు హ్రజత్ నవాబ్ అమతుల్ హాఫీజ్ బేగం గార్ల కుమార్తె అయినా సాహెబ్జాది ఖుదూసియా భేగంతో జరిగినది. హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సానీ (రజి) వీరి నిఖా చదువించిరి. వీరి పెద్ద కుమార్తె నుస్రత్ జహాఁ సహెబా గారు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి మనుమడైన మిర్జా నసీర్ అహ్మద్ తారిఖ్ గారి భార్య. ఆ తరువాత వీరికి ఒక కుమారుడు. పేరు మిర్జా మహమూద్ అహ్మద్. వీరి చిన్న కుమార్తె దుర్రే సమీన్. వీరు మీరు మహమూద్ అహ్మద్‌గారి కోడలు. ఆ తరువాత వీరికి మరొక కుమారుడు గలడు. పేరు మిర్జా గులాం ఖాదిర్ అమరులు. వీరి శ్రీమతి సయ్యద్ మీర్ దావూద్ అహ్మద్ గారి కుమార్తె అయినా అమతున్నాసిర్. ఆ తరువాత వీరికి మరో కుమార్తె గలదు. పేరు ఫాయిజా సాహెబా. వీరు సయ్యద్ ముద్దసిర్ గారి భార్య. వీరు కూడ జీవిత సమర్పితులు.

జులై 1954లో గౌ॥ సాహెబ్జాదా మిర్జా మజీద్ అహ్మద్ గారు షాహిద్ డిగ్రి ఉత్తీర్ణులైనారు. వారి మొదటి పోస్టింగ్ సెప్టెంబర్ 20, 1956న తాలిముల్ ఇస్లాం కాలేజ్ లాహొర్‌లో జరిగింది. ఆ తరువాత నవంబర్4, 1956లో తహ్రీఖే జదీద్ అధ్వార్యంలో ఘనాలోని కుమాసి పట్టణంలోని జమాఅత్ పాఠశాలకు ప్రిన్సిపల్ గా పంపబడినారు. డిసెంబర్ 24, 1963లో పాకిస్తాన్‌కు తిరిగి వచ్చిరి. ఏప్రిల్ 1964లో తాలిముల్ ఇస్లాం కాలేజ్‌కు మరల ప్రిన్సిపల్ గా నియమితులైనారు. ఆ తరువాత బుట్టో సమయంలో తాలిముల్ ఇస్లాం కాలేజ్ ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్ళినప్పుడు దాని కారణంగా 1975లో రాజినామ చేసి, నేను జీవిత సమర్పితున్ని అని కేంద్రములో నివేధికను సమర్పించిరి. జులై 3, 1975లో వీరు నాయిబ్ నాజిర్ తాఅలీమ్ గా పదవి బాధ్యతలను చేపట్టిరి. 1976లో హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ అమెరికా మరియు యూరప్ దేశాలలో పర్యటిస్తున్నప్పుడు మిర్జా మజీద్ గారు ప్రైవేట్ సెక్రటరిగా ఉండిరి. 1978వ సంవత్సరములో వీరు నాయిబ్ నాజిర్ ఆలాగా నియమితులైరి. 1984లో రిటైర్డ్ అయినారు. వీరి అల్లుడు సయ్యద్ ముదస్సిర్ అహ్మద్ గారిట్లు తెల్పిరి. వీరు సిరతుల్ మహ్ది కొంత భాగాన్ని ఆంగ్లములోకి అనువాదం చేశారు. అల్ ఫజల్‌లో క్రమం తప్పకుండా వ్యాసాలు వ్రాసేవారు. ఎంతో విజ్ఞానవంతులు. వీరి వ్యాసాలను నుక్తాయే నజర్ పేరున పుస్తక రూపంలో ప్రచురించబడ్డాయి. చదవడం, వ్రాయడం వీరికి చాలా ఇష్టం. అధిక సమయంను గ్రంథాలయాలలో గడుపుటను నేను కూడ చూశాను. వీరి కోడలు గులాం ఖాదిర్ అమరులు గారి భార్య అమతున్నాసిర్ గారు ఇలా వ్రాసిరి. చాలా ప్రేమించేవారు. ఉత్తమ గుణాలు గలవారు. పిల్లలను అమితముగా ప్రేమించేవారు. స్వచ్ఛత, స్వాభిమానం , విశాల హృదయం గలవారు. అన్ని వయస్సుల వారితో వీరు సర్ధుకపోయేవారు. ఇది వీరి ప్రత్యేకత. ఒక మిత్రుని వలే అందరితో వ్యవహరించేవారు. పిల్లలతో, పెద్దలతో, యువకులతో అందరితో ఒకే విధముగా వ్యవహరించేవారు. వీరి కుమారుడు మిర్జా గులాం ఖాదిర్ గారు అమరులైనప్పుడు వారి అమరత్వ సమయంలో ఎంతో ఓర్పును సహించిరి. అమరులైన తరువాత మిర్జా మజీద్ అహ్మద్ మరియు వీరి శ్రీమతి ఇరువురు అమరుని పిల్లలను చాలా ప్రేమగా చూసేవారు. వీరు చాలా కాలం అనారోగ్యముతో గడిపారు. కోపం మచ్చుకు కూడ వారిలో కనిపించేది కాదు. పరిచయస్థులందరితో స్వచ్ఛముగా నడుచుకునేవారు. అదే విధముగా ఉద్యోగుల పట్ల చాలా శ్రద్ధ చూపేవారు. వారి మరొక అల్లుడు నసీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. మిర్జా మజీద్ అహ్మద్ గారు చాలా మంచి సలహాదారులు. ఎన్నో మంచి సలహాలు ఇచ్చేవారు. అంతేగాని ఎవరైన సలహా ఇచ్చినచో అదే మంచిదని తెలుపేవారు కాదు. విడమర్చి లాభనష్టాలను తెలుపేవారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిపై దయ చూపుగాకా!, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు అవకాశంను కల్పించుగాకా!. ఎల్లప్పుడు ఖిలాఫత్‌తో అనుబంధమును కల్గి ఉందును గాకా!. ఆమీన్.

రెండవ జనాజ నమాజ్ సయ్యదా నసీం అఖ్తర్ సాహెబా గారిది. వీరు ముహమ్మద్ యూసుఫ్ సాహెబ్ అంబానూరియా జిల్లా షేఖ్‌పూరకు చెందిన వారి శ్రీమతి, వీరు జులై 27, 2018న మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు వలి ముహమ్మద్ గారి మనుమరాలు, మరియు ఖాజి దీన్ ముహమ్మద్ గారి కుమార్తె. విభజన సమయంలో వీరి తండ్రి గారు వీరి కుటుంబ సభ్యులందరితో పాకిస్తాన్‌లోని రబ్వాకు వలస వెళ్ళిరి. వివాహం తరువాత వీరు అంబానూర్ గ్రామములోనే వైవహిక జీవనంను కొనసాగించిరి. ఆ సమయంలో అనేక జమాఅత్ సేవలను చేపట్టు భాగ్యమును పొందినారు. 18 సంవత్సరాలుగా వారి ప్రాంతీయ సదర్ లజ్నాగా కొనసాగిరి. నమాజ్ మరియు రోజాలను క్రమం తప్పకుండా కొనసాగించేవారు. తహజ్జుద్ సల్పేవారు. పేదల పట్ల సానుభూతి చూపేవారు. పొరుగు వారితో చాలా చక్కగా నడుచుకునే వారు. సాధారణ స్వభావం గలవారు. ఎంతో స్వచ్ఛత గలవారు. పవిత్ర ఖుర్ఆన్‌ను క్రమం తప్పకుండా పఠించేవారు. అనువాదంను చదువేవారు. అనేక మంది అహ్మదీయులు , అహ్మదియేతరులు వారి వద్ద పవిత్ర ఖుర్ఆన్ నేర్చుకున్నారు. వీరి కుమారుడు పశ్చిమ ఆఫ్రికాలోని మాలిలో ముభల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. మాలిలో వారు సేవలందిస్తున్న సమయంలో ఆఫ్రికాలో ఎబోలా వ్యాధి వ్యాపించింది. ఒక అహ్మదియేతరులు వారితో ఇట్లనిరి. ఇలాంటి సమయంలో మీరు మీ కుమారుడిని అక్కడికి పంపించ కుండా ఉండవలసింది. అక్కడ చాలా భయంకరమైన వ్యాధి వ్యాపిస్తుంది. అందుకు వారు వెంటనే ఇలా సమాధానమిచ్చిరి. నేను నా ఇద్దరు కుమారులను దైవ మార్గంలో చాలా దుఆలు చేసి అంకితం చేశాను. అంకితం చేసిన తరువాత వీరు ఇక అల్లాహ్‌కు చెందినవారు. అల్లాహ్ తాలా వారిని ఎక్కడికి పంపునో , ఏ విధముగా సేవలు తీసుకొనునో అది అల్లాహ్ ఇష్టం. అల్లాహ్ తాలా నా ఇద్దరు కుమారులను తన సేవ చేయు భాగ్యంను కల్పించాడు. ఇదే నాకు గర్వకారణం. వారి పిల్లలకు కూడ ఎల్లప్పుడే ఇదే గుర్తుచేసేవారు. అల్లాహ్ తాలా మీకు సేవ చేయు భాగ్యంను కల్పించినందుకు మీరు అతని పట్ల విశ్వాసంను ప్రదర్శించుము. వీరు వసియ్యత్ చేసినారు. వీరి కుమారుడు నాసిర్ అహ్మద్ నాసిర్ గారు మాలిలో ముభల్లిఘ్. వారి రెండవ కుమారుడు నసీర్ మహమూద్ గారు పాకిస్తాన్‌లో ముభల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. మాలి ముభల్లిఘ్ వీరి జనాజలో కూడ పాల్గొనలేదు. అల్లాహ్ తాలా వారికి సహనంను ప్రసాదించుగాకా! వీరికి ఉన్నత స్థాయిని అందించుగాకా!, వీరి సత్కార్యములను కొనసాగించుదురు గాకా!.

( 2వ పేజి తరువాత.)

పాపము చేయుటకు ధైర్యము, సాహసము కలుగును.

(ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 17 పుట 339)

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. "ఫలానా పాపము పెద్దది ఫలానా పాపము చిన్నది, ఫలానా పుణ్యము చిన్నది, ఫలానా పుణ్యము పెద్దదను భావము వున్నంత వరకు మానవుడు పాపముల నుండి దూరముండలేడు, అటులనే పుణ్యములు చేయు అనుగ్రహము పొందలేడు. మానవుడు వీడలేని చిన్న పాపములే పెద్ద పాపములని మనకు సదా గుర్తుండవలెను. అవి మానవుని అలవాట్లలో చేరి వీడుట కష్టతరమగును. మానవుడు చేయుటకు కష్టముగా భావించదగినవే పెద్ద పుణ్యములని భావించవలెను". (ఖుత్బా జుమా 13 డిశంబర్ 2013)

2. కర్మల సవరణకు రెండవ కారణము సమాజము లేదా నకలు చేయు స్వభావము. నకలు చేయు స్వభావమును అల్లాహ్ మానవునిలో పుట్టించెను. ఈ నకలు చేయు స్వభావము బాల్యములోనే ప్రత్యక్షమగును. తల్లిదండ్రులు ఇచ్చిన పరిసరాల నుండి బాలుడు మంచిని నేర్చుకొనును. చెడు విషయములను కూడ ఇంటి నుండే నేర్చుకొనెను. గృహపరిసరాల ప్రకారము బాలుని జీవితము, అలవాట్లు ఏర్పడును. దీని గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. "ఇందుకే తమ పిల్లల బయటి సమాజమును కూడ పర్యవేక్షించాలని నేను తల్లిదండ్రులకు పదే పదే సూచింతును. గృహములో కూడ వారు తిలకించే టి.వి. కార్యక్రమము, వారు ఉపయోగించే ఇంటర్నెట్‌ను గమనించుచుండవలెను.....బాలుడు గృహములో తల్లిదండ్రులు, పెద్దలతో నేర్చుకొనును. వారిని చూచి వారిని అనుసరించును. ఇంకా బాలుడు చిన్నవాడే. అతనికేమి తెలియునను విషయము తల్లిదండ్రులు ఊహించకూడదు. అతనికి ప్రతి విషయము తెలియును. తల్లిదండ్రుల ప్రతి కదలికను చూడును. అనుకోకుండానే అది అతని మెదడులో పాతుకుపోవును. ఒక కాలమునకు చేరుకొని వారిని అనుసరించడం ప్రారంభించును. అమ్మాయిలు తల్లుల అనుసరణలో ఆటలలో తల్లుల వలె దుస్తులు ధరించి వారిని అనుసరిచుటకు ప్రయత్నింతురు. అబ్బాయిలు తండ్రులను అనుసరింతురు. .... ఇటులనే పొరుగు వారు, తల్లిదండ్రుల స్నేహితురాళ్లు, మిత్రుల తప్పుడు పనుల ప్రభావము పిల్లలపై పడును. కనుక భవిష్యత్తులో కర్మల సవరణ ఉత్తమ ప్రమాణము పొందవలెనని తమ సంతానము, తమ పిల్లల కర్మల నిజమైన సవరణ కోరినచో తల్లిదండ్రులు తమ స్థితులను కూడ గమనించవలెను. ఆచరణాత్మకంగా మంచి వారినే తమ మిత్రులుగా ఎన్నుకోవలెను".

(ఖుత్బా జుమా 13 డిశంబర్ 2013)

3. కర్మల సవరణకు గల మూడవ అవరోధము గురించి హుజూర్ ఇట్లనిరి. "కర్మల సవరణకు మూడవ అవరోధము తక్షణమే లేదా సమీప విషయములకు ప్రాధాన్యతనిచ్చుట. విశ్వాసపు విషయములు దూరమైనవి. ఈ విషయములు తర్వాతి జీవితముతో సంబంధించినవి. నేను చెప్పినట్లు ఆచరణాత్మక విషయములు తక్షమునకు సంబంధించి యుండును. విశ్వాసముతో వీటికి సంబంధం లేదని మానవుడు భావించును. నేనేదేని తప్పుడు పని చేసినచో దీని వలన దేవుని ఏకత్వ విశ్వాసమునకు ఎలాంటి తేడా రాదు. ఉదా॥ కంసాలి వున్నాడు. నేను బంగారములో కల్తి చేసినచో దేవునిని నమ్మే విషయములో ఎలాంటి తేడా రాదు. కాని నా ఆదాయము పెరుగునని అతడు భావించును. త్వరగా అధిక ఆదాయము పొందేవాడినగుదును.

4. కర్మల సవరణకు నాలుగవ అవరోధము కర్మలకు అలవాటుతో నున్న సంబంధము. అలవాటు వలన ధర్మముతో పాటు ప్రభుత్వము లేనప్పుడు ప్రత్యేకముగా బలహీనతలు పుట్టును. ధర్మము, ప్రభుత్వము కర్మల సవరణ ఒకే పదమునకు నిర్వచనమైనప్పుడు కర్మల సవరణ దాని ప్రకారముండును. అక్కడ చట్టముల వలన అలవాట్లు అంతము చేయబడవు".

హుజూరె అన్వర్ అలవాటుగా మారిన దుష్టత్వమును ఒక మత్తుతో ఉదహరించుచు ఇట్లనిరి. "జీవితాంతం నున్న ఒక విశ్వాసమును మానవుడు వీడవచ్చును. కాని కొన్ని నెలల లేదా కొన్ని సంవత్సరముల అలవాటు అయిన మత్తు అలవాటులో కొంతైనా కొరత ఏర్పడినచో అతడు భరించలేడు. సిగరెట్ త్రాగే వారు కూడ కొందరు తమ వంశములను, తమ సోదరీ, సోదరి మణులను, తమ తల్లిదండ్రులను, తమ భార్యాపిల్లలను వీడి జమాఅత్‌లో చేరిరి. త్యాగమిచ్చి వారు అహ్మదీయులైరి. కాని సిగరెట్ వీడమని చెప్పినచో వంద సాకులు వెతుకుతురు. ఒకని కడుపు వుబ్బుతుంది. మత్తు చేయనిదే మరొకనికి నిద్ర పట్టదు. ఒకని దృష్టిలో అతని ఆలోచనా శక్తులు అంతమగును. అందుకు వారు కలత చెందుచుందురు. ఇవి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినవారికి మాత్రమే కాదు. ప్రతి ఒక్క వ్యక్తికి చెందినవి. కొందరు ఎన్నో సత్కార్యములు చేయుదురు, పెద్ద పెద్ద త్యాగములు సమర్పింతురు. కాని చిన్న అలవాటును వీడలేరు.

5. కర్మల సవరణకు ఐదవ అవరోధము భార్యాపిల్లలు. వీరు కర్మల సవరణలో అడ్డంకిగా మారుదురు.

6. కర్మల సవరణలో ఆరవ అవరోధము ఏమనగా మానవుడు వరుసగా తనను పర్యవేక్షించడు. అనగా కర్మలను ప్రతిక్షణం గుర్తుంచుకోవలెను. అప్పుడే సవరణ సాధ్యమగును.(ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 17 పుట 107)

7. మానవుని సంబంధాలు, ప్రవర్తనలు కర్మల సవరణలో పైచేయి సాధించి అవరోధముగా మారును. దైవభీతిలో తగ్గుదల ఏర్పడును.

(ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 17 పుట 383)

హుజూరె అన్వర్ ఈ విషయము గురించి ఇట్లనిరి. "కొన్ని సార్లు ఆశ, మిత్రుత్వ సంబంధములు, బంధుత్వములు, జగడము, కోపము, కుట్రలు కర్మల మంచి భాగాలను ప్రత్యక్షము కానివ్వవు".

8. కర్మల సవరణలో ఎనిమిదవ అవరోధము ఏమనగా కుటుంబ సంస్కరణ కానిదే కర్మల సవరణ చాలా కష్టమగును.

దీనికి ఉదాహరణ ఇచ్చుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. భార్యాపిల్లలు పూర్తిగా సహకరించనిదే నీతి, నిజాయితి పూర్తి కాదు, లేదా సంపూర్ణ ప్రమాణమును పొందలేరు. కుటుంబ యజమాని ఎంత ధర్మబద్ధముగా సంపాదించినా అతని భార్య ఏదేని రకముగా పొరుగువారిని దోచుకొనినా, ఏదో రకముగా నష్టము కలిగించినా, ధనమును దోచుటకొనుటకు ప్రయత్నించినా లేదా అతని కుమారుడు లంచముతో వచ్చిన ధనమును ఇంటికి తెచ్చినా ఆ కుటుంబ ఆదాయము ధర్మబద్ధమైనది కాదు.

హుజూర్ ఇట్లనిరి. ఈ ఎనిమిది అవరోధములే కాక మరికొన్ని విషయములు కూడ ఆచారణాత్మక సవరణకు అవరోధముగా నుండవచ్చును. ఇవి నేను చెప్పిన కొన్ని విషయములు. కాని గ్రహించినచో అన్ని విషయములు ఈ ఎనిమిది విషయముల పరిధిలోకే వచ్చును.


నూరుల్ ఇస్లాం వేళలు

ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు

ప్రతి శుక్రవారము సెలవు

టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131

ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యను గూర్చి వివరములు తెలుసుకోగలరు.

web: www.alislam.org,

www.ahmadiyyamuslimjamaat.in

## జమాఅత్ సభ్యులు ఈ దుఆలను అధికముగా పఠించగలరు.

సయ్యిదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభ మొదటి రోజు అనగా దివి: ఆగష్టు 3, 2018న ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ క్రింది దుఆలను మరియు దురూద్ షరీఫ్‌లను అధికముగా పఠించమని జమాఅత్ సభ్యులకు సూచించడం జరిగింది.

(1) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى آلِ إِبْرَاهِيمَ وَعَلٰى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَّجِيدٌ اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى إِبْرَاهِيمَ وعَلٰى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَّجِيدٌ۔

**1) అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

(2) رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنْتَ الْوَهَّابُ (آل عمران:9)

**2). రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్ఛయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

(3) رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوبَنَا وَإِسْرَافَنَا فِيْٓ أَمْرِنَا وَثَبِّتْ أَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ (آل عمران:148)

**3). రబ్బనా అఘ్ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (ఆలే ఇమ్రాన్:148)**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

(4) رَبَّنَا ظَلَمْنَآ أَنْفُسَنَا ۜ وَإِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ

**4). రబ్బనా జలమ్‌నా అన్ ఫుసనా వ ఇన్ లమ్ తఘ్ఫిర్‌లనా వ తర్ హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్ (ఆరాఫ్: 24).**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము మా ప్రాణాలపై దౌర్భ్యము చేసుకున్నాము. ఒకవేళ నీవు మమ్ము క్షమించనిచో, మాపై కరునించనిచో మేము నష్టపోయేవార మగుదుము.

(5) رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ (البقرہ:202)

**5). రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖీనా అజా బన్నార్ . (బఖ్రాహ్: 202)**

అనువాదము: ఓ నా ప్రభువా! మాకు ఈ ప్రపంచములో మంచిని ప్రసాదించుము, పరలోకములో శ్రేష్టతను అందించుము. మమ్ము నరకాగ్ని నుండి కాపాడుము.

(6) اَللّٰهُمَّ إِنَّا نَجْعَلُكَ فِيْ نُحُوْرِهِمْ وَنَعُوْذُبِكَ مِنْ شُرُوْرِهِمْ

**6). అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము.

(7) رَبِّ كُلُّ شَيْءٍ خَادِمُكَ رَبِّ فَاحْفَظْنِيْ وَانْصُرْنِيْ وَارْحَمْنِيْ (الہامی دعا حضرت مسیح موعودؑ)

**7). రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని,వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2018 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

2. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

3. లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశము 12,13,14 అక్టోబర్ (శుక్రవారము, శనివారము, ఆదివారము) తేదీలలో జరుగను.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు ఉపశాఖలకు చెందిన స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 20 SEP 2018 Issue No. 38

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

**తల్లిదండ్రులు, ఇతర బంధువులతో సత్ప్రవర్తనగా వ్యవహరించుట:-**

ఒక సందర్భమున రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒక వ్యక్తి ఇట్లు ఫిర్యాదు చేసెను. ఓ రసూలుల్లాహ్! నేను నా బంధువులతో సత్ప్రవర్తనతో వ్యవహరించినను వారు నాతో దుష్ప్రవర్తనతో వ్యవహరించున్నారు. నేను వారిపై ఉపకారము చేయగా వారు నాపై దౌర్జన్యము చేయుచున్నారు. నేను వారితో ఆప్యాయతగా ప్రవర్తించగా వారు నాకు దు:ఖమును కల్గిస్తున్నారు. అందుకు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇదే నిజమైనచో నీవు చాలా అదృష్టవంతుడవు. ఎందుకనగా అల్లాహ్ సహాయము సదా నీకు అందును.

( ముస్లిం కితాబుల్ బిర్ర్ వస్సిలహ్).

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి దాన ధర్మములను గూర్చి ఉపదేశించుచుండగా వారి అనుచరుడు హజ్రత్ అబూతల్హా అన్సారి (రజి) వచ్చి తన తోటను దానముగా అంకితము చేసిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు చాలా సంతోషించి ఇట్లనిరి. గొప్ప దానము. చాలా ఉత్తమ దానము. చాలా ఉత్తమ దానము. మరల ఇట్లనిరి. నీవైతే అంకితము చేసినావు కదా!. నీవు దీనిని నీ బంధువులలో పంచి పెట్టుము. ఇది నా ఆకాంక్ష.

(బుఖారి, కితాబుత్తఫ్సీర్)

ఒకసారి వారి వద్దకు ఒక వ్యక్తి వచ్చి ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! నేను ప్రస్థానమునకు మీ హస్తముపై ప్రతిజ్ఞ చేయుదును. నేను అల్లాహ్ మార్గములో సేవ చేయుటకు మీ హస్తముపై ప్రతిజ్ఞ చేయుదును. ఎందుకనగా నా అల్లాహ్ నాతో సంతోషపడవలెనని నేను కోరుకుంటున్నాను. నీ తల్లి దండ్రులలో ఎవరైనా సజీవముగా వున్నారా? అని హుజూర్ (స) అతనిని అడిగిరి. అందుకు ఆ వ్యక్తి ఇద్దరు సజీవముగా ఉన్నారని సమాధానమిచ్చెను. అందుకు హుజూర్ (స) ఇట్లనిరి. నీ అల్లాహ్ నీతో సంతోషపడవలెనని నీవు కోరుకుంటున్నావా? ఓ రసూలుల్లాహ్ ! అవును అవునని అతడనెను. అయితే నీవు తిరిగిపోయి నీ తల్లిదండ్రులకు సేవలందించుట ఉత్తమము అని హుజూర్ (స) ఆ వ్యక్తికి సూచించిరి. (బుఖారి ముస్లిం)

సత్ప్రవర్తనకు మతము అడ్డురాకూడదు. నిరుపేద బంధువులు ఏ మతమునకు చెందినను వారితో మంచిగా వ్యవహరించుట పుణ్యమని వారు సదా తెలిపేవారు. హజ్రత్ అబూబకర్ (రజి) కూతురు అస్మా (రజి) నేను వారికి మర్యాదలు చేయవచ్చునా అని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించెను. వారిట్లనిరి. ఎందుకు చేయకూడదు?. ఆమే నీ తల్లి. నిశ్చయముగా నీవు వారికి మర్యాదలు చేయుము అని సమాధానమిచ్చిరి. (బుఖారి కితాబుల్ అదబ్)

బంధువులే కాదు బంధువుల బంధువులతో, వారి మిత్రులతో కూడ వారు మర్యాద పూర్వకముగా వ్యవహరించవలెను. ఎప్పుడైనా హుజూర్ (స) ఏదేని జంతువును కోసినచో దాని మాంసమును హజ్రత్ ఖదీజ (రజి) స్నేహితురాళ్లకు తప్పక పంపేవారు. ఖదీజ (రజి) స్నేహితురాళ్లను వవిఃస్మరించకూడదని వారికి తప్పక మాంసము పంపవలెనని తరచుగా ఆదేశించేవారు. (బుఖారి, ముస్లిం)

హజ్రత్ ఖదీజ (రజి) మృతి చెందిన కొన్ని సంవత్సరాలకు హుజూర్ (స) ఒక సమావేశములో కూర్చొని ఉండగా హజ్రత్ ఖదీజ (రజి) సోదరి హాల (రజి) వారిని సందర్శించుటకు వచ్చెను. ఆమే నేను లోనికి రావచ్చునా? అని అనుమతికోరిరి. హాల స్వరము వారి సోదరి హజ్రత్ ఖదీజ (రజి) ను స్వరమును పోలి ఉండెను. ఆ పిలుపు విని రసూలే కరీం సల్లెల్లాహు అలైహి వసల్లం గత స్మృతులలో లీనమై శరీరము కపించెను. మరల తెరుకొని ఓ అల్లాహ్! ఈమే ఖదీజ (రజ) సోదరి హాల కదూ! అని అనిరి. (బుఖారి, ముస్లిం)

వాస్తవముగా నిజమైన ప్రేమకు ఇదొక నిదర్శనము. మనకు ప్రియమైన, గౌరవనీయులైన వారి సన్నిహితుల, సంబంధీకుల పట్ల కూడ ప్రేమ, గౌరవము పుట్టును.

అనస్ బిన్ మాలిక్ (రజి) ఇట్లు తెల్పిరి. నేను ఒకసారి ప్రయాణములో ఉండిని. జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) కూడ ఈ ప్రయాణంలో నా వెంట ఉండిరి. పైగా వారు ఈ ప్రయాణంలో నాకు ఒక సేవకునిగా సేవలందించుచుండిరి. జరీర్ (రజి) వయస్సులో పెద్దవారైనందున వారిని గౌరవించుట అవశ్యమని నేను భావించితిని. అందుకు మీరు అలా నాకు సేవలు చేయకూడదని వారిని నేను వారించితిని. అందుకు జరీర్ (రజి) అన్సారులు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు అనేకముగా సేవలు చేయుచున్నారు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి గల ప్రేమను చూసి మనస్సులో ఇట్లు ప్రతిజ్ఞ చేసుకొంటిని. అన్సారుతో కలసి ప్రయాణం చేయు అవకాశం లేదా వారితో కలసి ఉండే అవకాశం లభించినచో అన్సారులకు సేవలు చేయుదును. కావున మీరు నన్ను నివారించకుము. నేను నా ప్రతిజ్ఞను పూర్తి చేయుచున్నాను అని సమాధానమిచ్చిరి. (బుఖారి, ముస్లిం).

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz